ఉత్తరాంధ్ర
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
22-12-2024
పేజీలు 12
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



# ఎన్నికల హామీలు నెరవేర్చడమే లక్ష్యం

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




**టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రహదారులు, విద్యుత్తు, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్ అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను సులభతరం చేస్తూ 24గంటల్లోగా రైతులు ఖాతాల్లో డబ్బులు జమచేస్తుందన్నారు. నాడు - నేడు పనులపై విచారణ జరిపిస్తామని, జీఓ 117 రద్దు చేస్తామని.ఖరీఫ్ పంటకు సంబంధించి రైతులు పండించిన చివరి ధాన్యం గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని.నియోజక వర్గంలో జరుగుతున్న పలు అబివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అన్ని గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్త చేయాలని అదేశించారు. అవసరమున్న చొట నిధులు సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆధికారులకు ఆదేశించారు. అన్నిగ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. ఇంకా పనులు ప్రారంభం కానీ గ్రామాల జాబితాను అందించాలని తెలుపుతూ సమస్యలు ఉన్న ప్రాంతాలు ఉన్నట్లయితే తమదృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.నియోజకవర్గంలో నందిగాం మండలంలో వల్లభరావుపేట, టెక్కలి మండలంలో నరసింగపల్లి, సంతబొమ్మాలి మండలంలో పాత మాకవరం, టెక్కలి మండలంలో లింగాలవలస, జగత్ పేట ఐదు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రతిపాదన తయారుచేయాలని సూచించారు. అవసరమున్న చోట నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు సరిగా లేవని, స్థానిక నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వాటి స్థానంలో తక్షణమే కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఐడియా..

# పురుషులకు ప్రత్యేక డ్వాక్రా గ్రూపులు

### ప్రయోగాత్మకంగా అనకాపల్లి జిల్లాలో అమలు -20 గ్రూపులను ఏర్పాటు చేసిన అధికారులు -సత్ఫలితాలతో రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు శ్రీకారం



**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

గ్రామాల్లో పది, పదిహేను మంది మహిళలతో ఏర్పాటు చేసే డ్వాక్రా గ్రూపుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రూపొందించిన ఈ కార్యక్రమం మూడు దశాబ్దాలుగా విజయవంతంగా అమలవుతోంది. ఇదే తరహాలో పురుషులకు సైతం గ్రూపులు ఉంటే ఎలా ఉంటుందని ఆలోచించారు సీఎం చంద్రబాబు. ఆయన సూచనలతోనే త్వరలోనే పురుషులకు ప్రత్యేక డ్వాక్రా గ్రూప్ లను ఏర్పాటు చేయనున్నారు. ఆ వివరాలు మీకోసం.. చిన్నచిన్న ఇంటి అవసరాలకు, పంట ఖర్చులు, పిల్లల ఫీజులు సహా మిగతా చిన్న మొత్తాల కోసం అప్పుల ఊబిలో చిక్కుకోకుండా డ్వాక్రా సంఘాలు ఆదుకుంటున్నాయి. దాంతో పాటే.. నెలనెల కొద్ది మొత్తాలను అలవాటుగా పొదుపు చేసుకోవడమూ ఈ సంఘాల ద్వారానే అలవాటైంది. పైగా మహిళలు సంఘంగా ఏర్పడి.. అనేక ఇతర కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనే అవకాశాలు కలిగాయి. ఈ సంఘాలకు అతితక్కువ వడ్డీలకే బ్యాంకుల నుంచి డబ్బులు ఇప్పించడంతో పాటు నెలనెల తిరిగి చెల్లించే ఏర్పాటు చేశారు. దీంతో.. వారికి చాలా అవసరాలు తీరడంతో పాటు, అధిక అప్పుల బాధ నుంచి రక్షణ లభించింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 1995లో తొలిసారి ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగా.. ఇప్పుడు ఈ సంఘాలు మరింత బలోపేతం అయ్యాయి. గత ముప్పై ఏళ్లుగా విజయవంతమైన ఈ ఫార్ములాను.. ఇప్పుడు పురుషులకు కూడా వర్తింపజేయాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. మహిళా సంఘాల తీరుగానే పురుషులతోనూ గ్రూపులు ఏర్పాటుచేసి రుణాలు ఇప్పించాలని, వారికి స్వయం ఉపాధి కోసం సహాయం చేయాలని భావిస్తోంది. ఇటీవల కలెక్టర్లతో సమావేశం సందర్భంగా రుణ యాప్ ల విషయం చర్చకు వచ్చింది. అత్యవసరాలు, ఇతర చిన్న మొత్తాలకు పురుషులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దాంతో.. అధిక వడ్డీలకు డబ్బులు తీసుకోవడం, రుణ యాప్ ల ఉచ్చులో చిక్కుకుని తీవ్రంగా నష్టోపోతున్నారని తెలిపారు. దీంతో వినూత్నంగా ఆలోచించిన సీఎం చంద్రబాబు.. డ్వాక్రా గ్రూప్ ల తరహాలోనే పురుషుల కోసం రుణాలు అందించే సంఘాలను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్నారు. సీఎం ఆదేశాలతో అధికారులు ప్రయోగాత్మకంగా పురుషులకు సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా.. అనకాపల్లి జిల్లాలో ప్రయోగాత్మకంగా 20 గ్రూపులను ఏర్పాటు చేసిన అధికారులు.. ఆసక్తి ఉన్న వారిని సభ్యులుగా చేర్చి రుణాలు ఇప్పించారు. బ్యాంకుల్లో మిగతా 2లో

# నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి

## ఏపీ నూర్ భాషా దూదేకుల సంఘం మహాజన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు - ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ అభ్యున్నతి కోసం శ్రమించాలి : మంత్రి ఫరూక్



**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో వారికి అధిక ప్రాధాన్యత కల్పించి తగిన తోడ్పాటు అందిస్తామని, యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగాల్లో స్థిరపడేలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా దూదేకుల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెందుర్తి ద్రోణంరాజు నగర్ లో శనివారం జరిగిన ఏపీ మహాజన సభలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులతో కలిసి కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ముందుగా స్వయంభు విరాళాలతో నిర్మించుకున్న దూదేకుల సంక్షేమ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూర్ భాషా దూదేకులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, దీనిలో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. యువత బంగారు భవిష్యత్తుకు మిగతా 2లో

# హత్యాయత్నానికి కుట్ర

## బీహార్ గ్యాంగ్ తో సహా ఏడుగురు అరెస్ట్- రాజకీయ విభేదాలు, ఆధిపత్య పోరే నేరానికి కారణం - చేధించిన కాశీబుగ్గ పోలీసులు -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు : జిల్లా ఎస్పీ కే వీ మహేశ్వర్ రెడ్డి



**పలాస, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

హత్యాయత్నానికి కుట్ర పన్నిన కేసును జిల్లా పోలీసు యంత్రాంగం చాకచక్యంగా ఛేదించింది.ఈ కేసులో బీహార్ రాష్ట్ర గ్యాంగ్ తో సహా పలాస నియోజకవర్గానికి చెందిన ఏడుగురు నిందితులను కాశీబుగ్గ పోలీసులు అరెస్టు చేశారు.రాజకీయ విభేదాలు,ఆదిపత్య పోరే నేరానికి కారణమని,ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల చిన్నబడాం గ్రామానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్,తెదేపా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు పై అదే గ్రామానికి చెందిన కూర్మాపు ధర్మారావు అతని అనుచరులు పన్నిన హత్యాయత్నం విఫలమై పట్టుబడిన నిందితులపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.కేసు వివరాలను శనివారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కే.వి మహేశ్వరరెడ్డి వెల్లడించారు.పై కేసును చాకచక్యంగా ఛేదించడంలో అదనపు ఎస్పీ కెవి రమణ,కాశీబుగ్గ డిఎస్పి ఎం.వెంకట అప్పారావు,టెక్కలి డిఎస్పి డి.ఎస్.ఆర్.వి.ఎన్ మూర్తి పర్యవేక్షణలో క్రియాశీలకంగా వ్యవహరించి,ముద్దాయిలను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందిని జిల్లా ఎస్పీ కేవి మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని ప్రశంసించారు.

# వేపగుంట- పినగాడి రోడ్డు విస్తరణపై అభ్యంతరాలు స్వీకరణ

## అర్జీలు స్వీకరించిన ఛైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

వేపగుంట- పినగాడి రోడ్డు విస్తరణపై అర్జీదారుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. వీఎంఆర్‌డీఏ ఈ రోడ్డును 150 అడుగులకు విస్తరించాలని నిర్ణయించింది. దీంతో ఆ మార్గంలో నివసిస్తున్న చీమలాపల్లి, పినగాడి, లక్ష్మీపురం, వేపగుంట పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు ప్రజా దర్బార్‌కు విచ్చేసి మిగతా 2లో

# మందుబాబులకు అడ్డా.. బలరాక్ దాబా!

## దాబాలో విచ్చవిడిగా మద్యం విక్రయాలు -పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు






**గాజువాక, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్వయంగా ప్రకటించినప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ లంకెలపాలెం, దేశపాత్రునిపాలెంలో ఒక ధాబా నిర్వాకుడు స్వయంగా అతని డాబాలోనే అన్ని రకాల బ్రాండ్ల మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతూ బార్ మాదిరిగా నడుపుతున్నాడు. కనీసం ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు పోలీసులు కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. ఉదయం మిగతా 2లో

# సీఎం చంద్రబాబు ఐడియా..

(మొదటి పేజీ తరువాయి)

రుణాలకు తలకు మించిన నిబంధలు ఉంటుండడం, రోజులు తరబడి తిరగాల్సి రావడంతో, చిరు వ్యాపారులు, చిన్న ఉద్యోగులకు డబ్బులు లభించడం ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి వాళ్ళకు ఈ గ్రూప్ లు ఆర్థికంగా అండగా నిలుస్తాయని భావిస్తున్నారు. పురుషులతో ఏర్పాటు చేయనున్న గ్రూప్ లను కామన్ ఇంట్రెస్టు గ్రూపుగా పిలవనున్నారు. ఇందులో.. చిన్నచిన్న ఉద్యోగులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులకు చోటు కల్పించనున్నారు. అంటే.. భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, రిక్షా డ్రైవర్లు, వాచ్ మెన్లు.. ఇలా వివిధ రంగాలకు చెందిన వారిని సభ్యులుగా చేర్చనున్నారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్యనున్న వారిని ఓ సంఘంగా ఏర్పాటు చేసి.. వీరికి బ్యాంకు రుణాలు ఇప్పించనున్నారు. వీటిని వాయిదాల పద్ధతిలో.. నెల వారీ చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అనకాపల్లిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన గ్రూప్ ల ఏర్పాటు, తిరిగి చెల్లింపులను పరిశీలించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఈ గ్రూప్ లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

# నూర్ భాషా దూదేకుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉద్యోగ, వ్యాపార, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, చేతి వృత్తి కార్మికులకు తగిన ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని, వారు ఉత్పత్తి చేసే వస్తువులకు బ్రాండింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సృజనాత్మకతకు బ్రాండింగ్ తోడైతే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఆ దిశగా యువత ఆలోచించి ముందుకు సాగాలని హితవు పలికారు. అనంతరం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నూర్ భాషా వర్గీయులు స్వీయ అభివృద్ధికి అవిరళ కృషి చేయాలని, తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. వివక్షతకు తావులేకుండా సమైక్యంగా ముందుకు సాగాలని, ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ హక్కుల సాధనకు కృషి చేయాలని హితవు పలికారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ సంఘ ఐక్యతను చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలు భావితరాల్లో స్ఫూర్తిని నింపుతాయని మహాజన సభను ఉద్దేశించి పేర్కొన్నారు. యువత విద్యా, ఉపాధి రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మహాజన సభలో భాగంగా పలువురికి స్పీకర్, మంత్రి చేతుల మీదుగా సత్కారం జరిగింది. సమావేశంలో కె. ఫీర్ మహ్మద్, బాబన్, షేక్ బాజీ, ఉమర్ ముక్తార్, మస్తానమ్మ, నూర్ మహమ్మద్, రసూల్, ఎస్.కె. సుభాన్, షేక్ అబ్దుల్లా మాస్టార్, షేక్ రెహమాన్, సరిపల్లి షేక్ ఖాన్, వేపగుంట షేక్ బాజ్జీ, షేక్ షలీమ్, ఎస్. దావూద్ అలీ, షేక్ ఖాశిమ్, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డా.. బలరాక్ దాబా!

(మొదటి పేజీ తరువాయి)

నుంచి అర్ధరాత్రి వరకు అక్కడ మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతున్న పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దేశపాత్రునిపాలెంలో అయితే చుట్టుపక్కల అనేక గ్రామ ప్రజలు నిత్యం ద్విచక్ర వాహనాలపై అటువైపు రాకపోకలు సాగిస్తుంటారు. తప్పు తాగిన మందుబాబులు ఆ ధాబా వెలుపులకు వచ్చి రోడ్లపై అల్లర్లు చేస్తున్న, తాగిన మైకంలో వాహనాలు అడ్డగోలుగా నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ దాబాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీసులైన ఆ డాబా పై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

# వేపగుంట- పినగాడి రోడ్డు విస్తరణపై అభ్యంతరాలు స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)

వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాధన్‌లకు తమతమ అభ్యంతరాలను తెలిపారు. బాధితులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో చైర్మన్, కమిషనర్లు నేరుగా గ్రౌండ్ ఫ్లోర్‌లోకి వచ్చి అభ్యంతరాలను స్వీకరించారు. అక్కడే వారి అనుమానాలను నివృత్తి చేశారు. బాధిత రైతులు వ్యక్తం చేసిన అనుమానాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలానే రహదారి విస్తరణ కి సంబందించి బాధితులతో స్వయంగా మాట్లాడి వారి అనుమానాలు నివృత్తి చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడి వారి సమస్య పట్ల తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాదితులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. శనివారం మొత్తం 15 అర్జీలు రాగా వాటిలో పరిపాలనా -6, ప్లానింగ్ - 5, భూ సేకరణ-1, రెవెన్యూ -2 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి.

### ప్రతీ సోమవారం దర్బార్...!

వీఎంఆర్డీఏ కి చెందిన సమస్యలు ఉంటే ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ కి వచ్చి వారి అర్జీలు సమర్పించాలి అని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు కోరారు. తాను స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరిస్తానని చెప్పారు. అదేవిధంగా శనివారం చిల్డ్రన్ అరీనా లో పాలవలస లో అన్ని మౌలిక వసతులు మరియు సదుపాయాలతో మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తు చేసుకున్న వారికి 3డవ విడత లాటరీ పద్ధతిలో 61 మందికి జనరల్ కేటగిరీలో, ఒకరికి ప్రభుత్వ పింఛనుదారుల కోటాలో ప్లాట్స్ కేటాయింపు చేయడం జరిగిందని మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ తెలిపారు. ఇంకా ఈ లేఅవుట్లో 150 చ: గ స్థలాలు 31, 200 చ: గ స్థలాలు 120, 250 చ: గ స్థలాలు 85 అందుబాటులో ఉన్నాయి అని ఆసక్తి గల వారు తప్పక దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# అరకులోయలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



అరకులోయ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి జగన్మో హన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకు న్నారు. రాష్ట్ర శాసనమండలి సభ్యుడు డాక్టర్ కుంభా.రవిబాబుతో కలిసి ఎమ్మెల్యే వైయస్ జగన్ ఫోటోతో కలిగిన ప్రత్యేక కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులకు హ్యాపీ బర్తడే జగనన్న అంటూ ఆకేక్ ను పంచిపెట్టారు. అదేవిధంగా స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రిలో గల రోగులకు రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. దీనికి ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక బాధ్యత గల ముఖ్యమంత్రి గానే కాకుండా మానవత్వం ఉన్న నాయకుడిగా పనిచేశారన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి రాజీ లేని పోరాట పటిమను జగన్ ప్రదర్శించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి సభ్యుడు డాక్టర్ కుంభా.రవిబాబు, విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి.సుభద్ర, వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు,పాడేరు మాజీ శాసనసభ్యురాలు కె. భాగ్యలక్ష్మి,దుంబ్రిగుడ జెడ్ పి టి సి చటారి. జానకమ్మ,అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి, పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. సుస్మిత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాబి.రామచందర్,గెద్దం.నరసింగరావు,శెట్టి. అప్పాలు,పాంగి.చిన్నారావు,గుడివాడ.ప్రకాశరావు, పల్టసింగి.విజయ్ కుమార్,పట్టాసి.కొండలరావు, పెట్టెలి.శుక్ర, వివిధ మండలాలకు చెందిన వైసిపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే ఒక ప్రకటనలో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### శర్వాణి విద్యాలయంలో

# గణిత దినోత్సవ వేడుకలు..



నరసన్నపేట, డిసెంబర్21, మేజర్‌న్యూస్

స్థానిక శర్వాణి విద్యాలయంలో ప్రముఖ గణిత వేత్త శ్రీనివాస రామానుజన్ ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్రీమతి సాయిరాణి, ప్రిన్సిపాల్ బి.వి రమణమూర్తి రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులచే రూపొందించబడిన గణిత నమూనాలు ట్రైప్స్ ఆఫ్ ఏంగిల్స్, గణిత క్యాలెండర్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, మణి ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అధ్వానంగా బాడంగి మెయిన్ రోడ్డు

### ప్రమాదకరంగా గుంతలు- గుంతలతో గుబులు చెందుతున్న- మండల ప్రజలు వాహనదారులు



బాడంగి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మండలంలో కురుస్తున్న ఎడతెరిపిలేనివర్షాలుకు రామభద్రపురం వయా బాడంగి మీదుగా రాజాం వైపు వెళ్లే ప్రధానమైన బాడంగి మెయిన్ రోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. అందుకు గాను సంబంధిత అధికారులు తక్షణం స్పందించి వర్షాలు పడేటప్పుడు రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేయాలని వాహన చోదకులు ప్రయాణికులు కోరుతున్నారు అంతేకాకుండా ఈ ప్రధానమైన రహదారి మరమ్మత్తు పనులు సత్వరమే చెప్పట్టాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారి మరమ్మత్తులకు నోచుకోలేదని నేటి ప్రభుత్వము సుమారుగా రెండు మూడు చోట్ల పెద్ద పెద్ద గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేసినప్పటికీ ప్రయోజనం పూర్తిస్థాయిలో లేదని ప్రయాణికులు వాపోతున్నారు ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు ఆటోలు బస్సులు లారీలు ద్విచక్ర వాహనాలు అధిక బరువు కలిగిన లగేజీ లతో భారీ వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయని కావున రామభద్రపురం నుండి రాజాం వరకు ముఖ్యంగా బాడంగి మెయిన్ రోడ్డు పూర్తిస్థాయిలో రహదారికి ఇరువైపులా సుమారుగా చెరో 40 నుండి 50 అడుగులు తగ్గకుండా రహదారి వెడల్పు చేసి మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించి ఈ ప్రధానమైన రహదారికి తారు రోడ్డు నిర్మాణ మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

# గ్రీవెన్స్‌లో ఇచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం




పూసపాటిరేగ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

రెవిన్యూ యంత్రాంగం కొవ్వాడ అగ్రహారంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా శనివారం అనూహ్యస్పందన లభించింది. రెవిన్యూ సదస్సును తాసిల్దార్ గోవింద ఆధ్వర్యంలో సర్పంచ్ కోట్ల రఘు సమక్షంలో రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. రైతులకు సంబంధించిన భూములు పై వన్ బి అడంగల్ తో పాటు పట్టాదార్ పాస్ పుస్తకాలు, భూముల పంపకాలు వంటి వాటిపై సదస్సును నిర్వహించగా దరఖాస్తు చేసిన వెంటనే తాసిల్దార్ తగాదాలు లేని అభ్యంతరకరం కాని భూములపై సానుకూలంగా స్పందించి పరిష్కరించారు. అదేవిధంగా గతంలో గ్రీవెన్స్ లో పెట్టిన ఆర్జీలకు కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించారు. భూములపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తక్షణమే సదస్సులో దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి రుసుము లేకుండా పరిష్కరిస్తామని మరోసారి రైతులకు తాసిల్దార్ అవగాహన కల్పించడంతో రైతులు మరింత ఉత్సాహంతో దరఖాస్తులు చేసుకున్న వాటికి తాసిల్దార్ పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# మాజీ సర్పంచ్ కొండాల దేవేంద్రరావు విగ్రహ ఆవిష్కరణ



సారవకోట, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్

సారవకోట మండలంలో చినుగుజ్జువాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కొండాల దేవేంద్రరావు గత ఏడాది మృతిచెందగా ఆయన విగ్రహం గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్మించి విగ్రహావిష్కరణ శనివారం చేశారు ఈయన గతం నుండి ఎన్నో పర్యాయాలు సర్పంచ్గా ఎంపీటీసీగా పిఎసిఎస్ అధ్యక్షులుగా పదవులు చేపట్టారు ఈ విగ్రహావిష్కరణలో పలువురు హాజరై నివాళులు అర్పించారు ఈయన వైఎస్ఆర్సిపి పార్టీకి నాయకులు గా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండాల బాబురావు దేవేంద్రరావు కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు.

# యోగాతోనే మానసిక ఉల్లాసం

### - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ - ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

యోగాతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో వరల్డ్ మెడిటేషన్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ యోగాతో మానసిక, శారీరక ఒత్తిళ్లను జయించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని చెప్పారు. సనాతన హైందవ ధర్మం పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాన్ని సాధన చేయాలని ఎమ్మెల్యే కోరారు. 18 జీవితంలో ప్రతిరోజు 20 నిమిషాలు యోగ సాధనకు కేటాయిస్తే ఒత్తిడి లేని సమాజాన్ని నిర్మించుకోవచ్చు అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ చిన్నప్పట్నుంచే యోగాభ్యాసాన్ని అలవాటుగా మార్చుకొని నిరంతర సాధన చేయాలని సూచించారు. నేటి జీవన విధానంలో నిత్యం అధిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నామని, తద్వారా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముందన్నారు. ఇటువంటి తరుణంలో యోగా చక్కని పరిష్కారమని చెప్పారు. యోగా వల్ల నూతనోత్తేజం లభిస్తుందని, దీనివల్ల మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కమిషనర్ ప్రసాద్, యోగా గురువు డాక్టర్ అమ్మాన్నాయుడు, యోగా టీచర్లు, సాధకులు, గీతా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాగునీటి ప్రాజెక్టు సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

### వంశధార ప్రాజెక్టు చైర్మన్గా అరవల, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్గా సనపల - ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్‌లను అభినందించిన శాసనసభ్యులు గొండు శంకర్

శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



శ్రీకాకుళం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగాయి. శనివారం ఉదయం స్థానిక ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో వంశధార ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీరు ఎన్నికలను పర్యవేక్షించారు. డీసీ (డిస్ట్రిబ్యూటరీ కమిటీలు) లు నీటి ప్రాజెక్టుల సంఘాలకు చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బి ఆర్ ఆర్ వంశధార ప్రాజెక్టుకు చైర్మన్గా నైరా వాస్తవ్యులు అరవల రవీంద్రబాబు, వైస్ చైర్మన్ గా ఎల్లన్నపేట మండలం వాస్తవ్యులు ఆనందరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టి పి ఆర్ నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు సిస్టంకు చైర్మన్గా సనపల డిల్లేశ్వరరావు, వైస్ చైర్మన్ గా పొన్నాడకు చెందిన పంచిరెడ్డి కృష్ణారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను అభినందించి, రైతులకు సకాలంలో నీరు అందించేందుకు కమిటీలు కృషి చేయాలని కాలువలు ఆధునికరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమీ నాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణమూర్తి, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, భాజపా జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, పలువురు నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతులు, స్థానిక కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దమ్మున్న నాయకుడు..

### - సంక్షేమ , అభివృద్ధి పాలన ఒక్క జగన్ వల్లే సాధ్యం- ఆరు నెలల కాలంలోనే కూటమి నమ్మకద్రోహం ప్రజలకు అర్థమైంది-సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బందులు చవిచూస్తున్నారు: జగన్ జన్మదిన వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ఏకకాలంలోనే సంక్షేమాన్ని అభివృద్ధిని ఏకతాటి నడిపించి.. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పాటుపడిన దమ్మున్న నాయకుడు ఒక్క వైస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ డిప్యూటీ సీఎం శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ పేర్కొన్నారు. శనివారం నరసన్నపేట వైయస్సార్ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ చీఫ్ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణుల నడుమ బర్త్డే కేకు ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని... ఆరు నెలల కాలంలోనే ప్రజలకు కూటమి ప్రభుత్వ దగా పాలన అర్థమైందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు చూసి ప్రజలు అత్యాశకు పోయి గెలిపించాలని తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను పక్కన పెట్టేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి లేక సంక్షేమ పథకాలు అమలు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్వర్ణ యుగం లాంటి జగనన్న పాలనా కాలాన్ని గుర్తు చేసుకుంటూ... జగనన్న పాలనకు.. కూటమి ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకుంటున్నారన్నారు. మళ్లీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి వచ్చిందన్నారు. ఈసారి కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని.. కూటమి ప్రభుత్వం చేస్తున్న దగాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా సనపల ఢిల్లీశ్వరరావు

### - ఏకగ్రీవంగా ఎన్నుకున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు - డిల్లేశ్వరరావుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

ఆవషుదాలవలస రూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



నారాయణపురం ఆనకట్ట కుడి, ఎడమ పంట కాలువల పరిధిలో నారాయణపురం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామానికి చెందిన సనపల ఢిల్లీశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాకుళం సాగునీటి శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ పొన్నాడ సుధాకర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయంలో శనివారం డిస్ట్రిబ్యూటరీ సంఘాల అధ్యక్షులుతో ఎన్నికలు నిర్వహించగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గా ఢిల్లీశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపురం ప్రాజెక్టు కుడి,ఎడమ, కాలువల పరిధిలో ఐదు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు ఉన్నారు. ఈ ఐదుగురు పోటీ చేసేందుకు అర్హులైనప్పటికీ, సనపల ఢిల్లీశ్వరరావు ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 14న జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఢిల్లీశ్వరరావు కొర్లకోట హై లెవెల్ సంఘం నుండి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 16న జరిగిన కొర్లకోట డిస్ట్రిబ్యూటరీ సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఢిల్లీశ్వరరావు(ఐదు సాగునీటి సంఘాలు) అధ్యక్షుని గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో నారాయణపురం ఆనకట్ట డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఆమదాలవలస మండల రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించడం, మండలంలో గుర్తింపు పొందడం, వార్డు మెంబర్ స్థాయి నుండి, నీటి సంఘ అధ్యక్షునిగా కొనసాగిన అనుభవం ఢిల్లీశ్వరరావుకు కలిసి వచ్చింది. ఢిల్లీశ్వరరావు ప్రస్తుతం టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాను కొనసాగుతున్నారు. రాజకీయంగా తండ్రి సనపల లక్ష్మనాయుడు బాటలోనే ఢిల్లీ ప్రయాణిస్తున్నారని అభిమానులు చెబుతున్నారు. తల్లి అన్నపూర్ణమ్మ కొర్లకోట గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. ఈయన చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నీటి సంఘాల అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, దేశలంక వెంకట రమణారావు, పొట్నూరు కొండయ్య, గురుగుబెల్లి అప్పలనాయుడు అభినందనలు తెలిపారు.

# పార్లమెంట్‌లో నవ్యాంధ్ర పుస్తకావిష్కరణ

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన సముద్రాల గురుప్రసాద్ రాసిన పార్లమెంట్‌లో నవ్యాంధ్ర పుస్తకాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల 25 పార్లమెంటు నియోజక వర్గాల ఫలితాలపైన సమగ్ర



విశ్లేషణ తో కూడిన పుస్తకం బాగుందని మంత్రి రచయితను అభినందించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణపై ఉక్కుపాదం

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ :విజయనగరం జిల్లా ఎస్పీగా జూలై 17న బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గంజాయి అక్రమ రవాణ నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి సారించి, కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శనివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ గంజాయి నియంత్రణకు చట్ట ప్రకారం తీసుకొనే చర్యలు, వాటి వలన విధించే శిక్షలు, ఇతర పర్యవసానాలను ప్రజలకు వివరిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణకు పాల్పడకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా, గంజాయి నియంత్రణకు ఇతర రాష్ట్రాల నుండి జిల్లాలోకి ప్రవేసించే ఏడు మార్గాల్లో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. వీటికి అదనంగా ప్రతీ రోజూ జిల్లాలో 10 ప్రదేశాల్లో ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. పోలీసుశాఖ చేపడుతున్న చర్యల ఫలితంగా అక్రమ రవాణకు నియంత్రించగలిగామని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి అక్రమ రవాణలో పట్టుబడిన నిందితులను విచారణ చేసి, గంజాయి ఎక్కడ, ఎవరి నుండి కొనుగోలు చేసినది, వారికి ఎవరు సరఫరా చేస్తున్నది, ఎవరికి విక్రయిస్తున్నది వంటి వివరాలను రాబట్టి, అక్రమ రవాణ వెనుక ఉన్న బ్యాకవర్డ్, ఫార్వర్డ్ లింకులను వెలికితీసి, కారకులైన వ్యక్తులను కూడా కేసుల్లో నిందితులుగా చేర్చుతూ, అరెస్టులు చేస్తున్నామన్నారు. కేసుల దర్యాప్తును కూడా వేగవంతం చేస్తూ, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, నిందితులు శిక్షింపబడే విధంగా న్యాయ



నిపుణులు సలహాలు తీసుకొంటూ, న్యాయస్థానాల్లో వారిపై అభియోగ పత్రాలను దాఖలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇప్పటికే గంజాయి కేసుల్లో అరెస్టయిన నిందితులపై సస్పెక్ట్ షీట్లను ప్రారంభించి, వారిపై నిఘా ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.గంజాయి అక్రమ రవాణను జిల్లాలో పూర్తిగా నియంత్రించేందుకు అరెస్టు కాబడిన నిందితులపై నిఘా ఏర్పాటు చేసేందుకు వారిపై హిస్టరీ షీట్లను ప్రారంభిస్తున్నామన్నారు. గంజాయి వినియోగిస్తున్న వారిపై కూడా నిఘా పెట్టి, వారిని కూడా అదుపులోకి తీసుకొని, కేసులు నమోదు చేసి, విచారణ చేపట్టి వారికి గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తుల (పెడ్లర్స్) వివరాలను రాబట్టి, చట్టపరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. గంజాయి వినియోగిస్తున్న ప్రాంతాలను జిల్లా వ్యాప్తంగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేసామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ బృందాలు నిరంతరం గంజాయి వినియోగించే స్థావరాలను సందర్శిస్తూ, గంజాయి వినియోగించే వారిని అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీసు స్టేషనులకు అప్పగించి, వారిపై కేసులు నమోదు చేస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 81 కేసులు నమోదు చేసి, 247 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 2152.139 కిలోల గంజాయి, 0.78 గ్రాముల నల్లమందు, 29 వాహనాలను, స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ రూ.1,02,30,415/-ల ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# డెవలప్మెంట్ కోసం అంబేద్కర్ పార్కును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



పాయకరావుపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను శనివారం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి అంబేద్కర్ పార్కును పరిశీలించి డెవలప్మెంట్ కోసం ఎస్టిమేషన్ తయారు చేయాల్సిందిగా అధికారులను కోరారు.ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తులు కోసం రూ.20 లక్షలు,ఎస్సీ లేడీస్ హాస్టల్ కోసం రూ.15 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిఈఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లా విలియం కేరి,చింతకాయల రాంబాబు,పెదిరెడ్డి నాగ వెంకటరమణ,దువ్వ శ్రీనివాస్ యాదవ్,కసింకోట సత్తిబాబు,వేములపూడి అప్పారావు,వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఏ.ఈ.ఈ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలు

## మండల వైకాపా కన్వీనర్ ఉరిటి రామారావు ఆధ్వర్యంలో కార్యక్రమం

## రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసే నివాళుల ర్పించిన నాయకులు

## జగనన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ఎంపీపీ రామారావు తదితరులు







గరుగుబిల్లి ,డిసెంబర్ 21, మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు.ఈసందర్భంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కు మండల వైకాపా కన్వీనర్ రామారావు తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, నడుమ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు కేక్ కటింగ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, రౌతు రామినాయుడు (రాము), వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఉప సర్పంచ్ తెర్లి యల్లంనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరునాయుడు, బోను చంద్రశేఖరరావు, బాణాల సురేష్, నల్ల శ్రీరాములు నాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు, బొత్స అప్పల నాయుడు, మిరియాల సింహాచలం నాయుడు, బొంగు కోటేశ్వరరావు, అక్కేన వెంకటనాయుడు, శెట్టి శ్రీనివాసరావు, దాసరి మాధవరావు నాయుడు, ముగిది సింహాచలం నాయుడు, గుంట్రేడ్డి చంద్రశేఖర రావు, బొబ్బిలి వెంకటదామోదరరావు, మర్రాపు శ్రీనువాసరావు, తుమ్మగుంట శ్రీరాములునాయుడు, చందక వెంకటేష్, నెల్లి శ్రీనువాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి

## వైద్యాధికారి డాక్టర్ కె కె సాగర్ వర్మ

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం... డాక్టర్ సాగర్ వర్మ

## గ్రామస్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: తుఫాన్ కారణగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో త్రాగునీరు కలుషితమైనందున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కయనీ కరోతు సాగర్ వర్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నం దున గ్రామ సచివాలయాల పరిధి లోని వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే తెలియ జేయడం జరిగిందన్నారు. అదే విధగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ఆశించకుండా ఉండేలా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలుపై వైద్య సిబ్బంది అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు. ఈమేరకు గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ప్రస్తుత సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో డెంగ్యూ, మలేరియా, డయేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీల్లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమమును నిర్వహించి సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియ జేయడం జరుగుతుందని వైద్యాధి కారి డాక్టర్ సాగర్ వర్మ పేర్కొన్నా రు.

# ఘనంగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పాయకరావుపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్: వైసీపీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కంబా ల జోగులు,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో శ్రీ రాంపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు కేక్ కట్ చేసి తమ ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,వైకాపా టౌన్ అధ్యక్షుడు ధనిశెట్టి బాబి,కంబాల సందీప్,ఇసరపు తాతారావు, ఎంపీటీసీ పులగల రాఘవ,తిరుమల రాజు నరసింహ రాజు,రాజేష్ ఖన్నా,పన్నీరు పాపారావు,కొడా కోటేశ్వరరావు,కొంతం నరేష్,వంగలపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తం

## ఎస్సై పి రమేష్ నాయుడు వెల్లడి.. తోటపల్లి ప్రాజెక్టు వద్ద పోలీసులు పర్యవేక్షణ

## నాగవల్లి నదిలోకి ఎవరు దిగవద్దని కోరిన ఎస్సై రమేష్ నాయుడు



గరుగుబిల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాగవలి నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని తోటపల్లి ప్రాజెక్టు వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ అధికారులు పర్యవేక్షిం చడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా నాగావళి నది పరివా హక ప్రాంత ప్రజలు నదిలోకి దిగ వద్దని ఎస్ఐ రమేష్ నాయుడు కోరారు. వర్షాలు కురుస్తున్నందువల్ల పొలాలకు వెళ్లేవారు మరియు బయటకు వెళ్లేటప్పుడు మొబైల్ ఫోన్ లు పట్టుకొని వెళ్లవద్దని తెలిపారు. పిడుగులు పడే సమయంలో మొబైల్ ఫోన్లను ఆకర్షించే అవకాశం ఉన్నందున వీటిని తీసుకు వెళ్ళ వద్దని చెప్పారు. ఆయా గ్రామాల్లో పంట పొలాల్లో మోటార్లు ఏర్పాటు చేసుకున్న రైతులు వర్షాలు కురు స్తున్న కారణంగా ఆన్ చేయవద్దని తెలిపారు. ఇప్పటికే తుఫానుపై మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లో పోలీస్ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని ఎస్సై రమేష్ నాయుడు వెల్లడిం చారు.

# సుంకి పరిసరాల నుండి కదలని కరిరాజులు

## రెండవ రోజు వరి పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు.....

## గెలలతో ఉన్న అరటి, కొబ్బరి మొక్కలను ధ్వంసం చేసిన కరిరాజులు

## పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు...

గరుగుబిల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సుంకి గ్రామం నుండి కరిరాజులు కదలడం లేదు. గురువారం రాత్రి సుంకి గ్రామ సమీపంలోకి ప్రవేశించిన ఏనుగులు గుంపు శుక్రవారం రాత్రి పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటను ఏనుగులు ధ్వంసం చేశాయని గ్రామానికి చెందిన పెనుగంటి గౌరు నాయుడు, జమితిరెడ్డి సూర్యనారాయణలు తెలిపారు. అదే విధంగా గెలలతో ఉన్న అరటి పంటతో పాటు, కొబ్బరి మొక్కలను ధ్వంసం చేశాయని పేర్కొన్నారు.







నూర్పులు చేపట్టేం దుకు పంట పొలాల్లో కుప్పలుగా వేసిన వరి పంటతో పాటు గెలలతో ఉన్న అరటి పంటను, కొబ్బరి మొక్కలను ఏనుగులు ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గుర య్యామని పేర్కొన్నారు. కొమరాడ, జిఎంవలస మండలాల నుంచి తరలివచ్చిన ఏనుగులు గడిచిన రెండు రోజుల నుంచి సుంకి గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తు న్నాయి. వరి, అరటి, తదితర పంటలు చేతిక%శీ%దుతుందన్న సమయంలో ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తుం డడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగు లను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టా లని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకటనలు, ఆఫర్లుపట్ల అప్రమత్తంగా ఉండాలి

## - కాండ్రేగుల వెంకటరమణ

పరవాడ, డిసెంబర్ 22 మేజర్ న్యూస్,: ప్రకటనలు, ఆఫర్లుపట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా కన్స్యూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం జెడ్పీ హైస్కూలులో 'వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం' అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రశీదు తీసుకోవాలని, రెడీ మేడ్ వస్తువులకు ప్యాకేజ్డ్ కమొడిటీస్ నియమాలు వర్తిస్తాయన్నారు. వ్యాపారం జరిగిన చోట లేదా విక్రయదారుని/సర్వీసు అందజేసే కేంద్రంలోనే కాకుండా నష్టపోయిన బాధితులు నివసిస్తున్న ప్రదేశం నుంచి వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్యలు ఉత్పన్నమైతే పరిష్కార మార్గాలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాల గురించి విద్యార్థులకు కాండ్రేగుల




వెంకటరమణ అవగాహన కల్పించారు. అనైతిక వ్యాపారాలు, తప్పుదోవ పట్టించు ప్రకటనలను అరికట్టడానికి వినియోగదారుల రక్షణ చట్టం అండగా నిలుస్తుందని అన్నారు. మోసపూరిత ప్రకటనల్లో కనిపించే సెలబ్రిటీలపై మరే ప్రకటనలోనూ కనపడకుండా వినియోగదారుల చట్టం ప్రకారం ప్రభుత్వం మూడేళ్లు నిషేధం విధిస్తుందని వెంకటరమణ అన్నారు. కన్సూమర్ రైట్స్ సేఫ్ గార్డింగ్ సొసైటీ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యా సంస్థల్లో వినియోగదారుల హక్కుల రక్షణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియా రాణి, ముత్యాలమ్మపాలెం ఎంపీటీసీ మైలపల్లి అప్పన్న, సొసైటీ ప్రతినిధులు చుక్కా సోమేశ్వరరావు, సూరాడ రాజేంద్ర, వాసుపల్లి పుష్యమిత్ర, కన్నూరి సన్యాశిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'వినియోగదారుల రక్షణ చట్టం' అంశంపై జరిగిన డిబేట్ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం వినియోగదారుల హక్కుల రక్షణ కోసం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

# అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం

## - మంత్రి కొండపల్లి శ్రీనివాస్




విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , డిసెంబరు 21 : అభివృద్ధి పథకాలకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 73 కేంద్ర పథకాలు ప్రారంభమయ్యాయని, మరో 20 పథకాలు కూడా త్వరలో అమలు కానున్నాయని చెప్పారు. ఈ పథకాల అమలును గత ప్రభుత్వ హాయంలో కేంద్రం నిలిపివేసిందని తెలిపారు.జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్దిలో కేంద్ర పథకాలు కీలక భూమిక పోషిస్తున్నాయని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అంరికీ అవగాహన కల్పించి, ప్రతీఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకొనేలా చూడాలని సూచించారు. మహిళా సంఘాలకు కూడా ఈ పథకంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణానికి భారీ వాహనాలను వినియోగిస్తుండటంతో, పలుచోట్ల దానిని ఆనుకొని ఉన్న రహదారులు దెబ్బతిన్నాయని చెప్పారు. సామాజిక బాధ్యతగా ఈ రహదారులను ఆ కాంట్రాక్టర్ చేతే బాగుచేయించాలని సూచించారు. వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అన్నివిధాలా చేదోడువాదోడుగా ఉండాలని అధికారులను మంత్రి కోరారు.దిశ ఛైర్మన్ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, మార్పు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వ్యవసాయం, విద్యుత్, సమగ్ర శిక్ష, జాతీయ రహదారుల నిర్మాణం, వైద్యారోగ్యం, స్త్రీశిశు సంక్షేమం, పరిశ్రమలు, పశు సంవర్ధకం, స్వచ్ఛభారత్, జలజీవన్ మిషన్ తదితర పథకాలపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు వివరాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కేంద్ర పథకాలు రాష్ట్రంలో సక్రమంగా అమలు కాలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకారం అందిస్తోందని చెప్పారు. కేంద్ర పథకాల అమల్లో గానీ, ఎంపి ల్యాడ్స్ వినియోగంలో గానీ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని కోరారు. సమయాన్ని, నిధులను పూర్తిగా ప్రజలకోసమే వెచ్చిస్తామని స్పష్టం చేశారు. ఎంపి ల్యాడ్స్‌ను విద్య, వైద్యం కోసం ఎక్కువగా కేటాయిస్తామన్నారు. ఎంపిల్యాడ్స్ నుంచి చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటికే కోటి రూపాయలను కేటాయించడం జరిగిందని, మిగిలిన నిధులను అన్ని నియోజకవర్గాలకు సమానంగా ఖర్చు చేస్తామన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అనుసంధానానికి, కొత్త రహదారుల నిర్మాణానికి, రైల్వే పరంగా అభివృద్ధికి ఆయా మంత్రిత్వ శాఖలకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. గరివిడి పశు వైద్య కళాశాలలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని వెళ్లడించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అధిక సంఖ్యలో నిధులను తెప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేషంగా కృషి చేస్తున్నారని, ఆయన బాటలో నడుస్తూ తనవంతు ప్రయత్నం చేస్తున్నామని ఎంపి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని జిల్లాలోని ఎస్‌సీ, ఎస్‌టీలందరూ వినియోగించుకొనే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సోలార్ విద్యుత్‌ను వినియోగించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ కోసం ఏర్పాటు చేస్తున్న 93 ఫీడర్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల కారణంగా రైతు నష్టపోకుండా అన్ని రకాల చర్యలను తీసుకున్నామని వివరించారు. జిల్లాలో ఎంఎంఆర్, ఐఎంఆర్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంఎల్ఏలు కోళ్ల లలితకుమారి, లోకం నాగమాధవి మాట్లాడారు. తమ నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రస్తావించి, వాటిని పరిష్కరించాలని కోరారు. జెడ్‌పి సిఇఓ బివి సత్యనారాయణ, డిప్యూటీ సిఈఓ ఆర్.వెంకటరామన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్‌గా ఆర్లే గోవింద

రావికమతం డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ గా మండలంలో గర్ణికం గ్రామానికి చెందిన ఆర్లే గోవింద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అనకాపల్లి ఆర్డీవో ఆయేషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎన్నికలలో వైస్ ఛైర్మన్ గా గోవింద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . మండలంలో సీనియర్ నాయకుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పక్క చూపులు చూడకుండా తెలుగుదేశం పార్టీ నే నమ్ముకొని



ఉన్న ఆర్లే నూకరాజు కుమారుడు గోవిందకు వైస్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు కోరారు. ఈనెల 14న నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలలో రిజర్వాయర్ కు సంబంధించి 10 డిస్ట్రిబ్యూటరీ ఛానల్ కు గెలిచిన ఛైర్మన్లు లలో ప్రాజెక్టు ఛైర్మన్,వైస్ ఛైర్మన్ ఎన్నుకోవడానికి శనివారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. దీనిలో వైస్ ఛైర్మన్ గా గోవింద ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే రాజు సూచన గౌరవించి గోవిందను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు , క్రియాశీలక కార్యకర్త బంటు శీను, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### భారత ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### బి దళిత ఆదివాసీ సంఘాల డిమాండ్

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత,అవమాన పూరిత వ్యాఖ్యల ను దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కమిటీ మరియూ దళిత ఆదివాసీ ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు దళిత నాయకుడుపి చిట్టిబాబు తెలిపారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో పి చిట్టిబాబు మాట్లాడుతూ 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని దళిత ఆదివాసీ సంఘాల డిమాండు చేశాయి. "అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్చరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా మాట్లాడటం తన మనువాద ధోరణిని బయటపెట్టుకున్నారనీ, అంబేద్కర్ పేరు ఉచ్చరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారనీ అన్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పినా ఆయన క్షమాపణ చెప్పాల్సింది పోయి విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటని, తగుదునమ్మా అని ప్రధాని మోదీ కూడా తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే కాంగ్రెస్‌ని లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం బి.జే.పి దబాయింపు ధోరణికి పరాకాష్ట అని అన్నారు.ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని లేదంటే అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో దళిత ఆదివాసీ సంఘాల డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ ప్రజా ప్రతినిధుల సమాఖ్య కన్వీనర్ కింతాడ రవి, మాదిగ రిజేష్వన్ పోరాట సమితి అధ్యక్షుడు జొన్నాడ చిన్నారావు, దళిత స్త్రీ శక్తి ప్రతినిది వి.రమ్య, అంబేద్కర్ సంఘ నాయకులు తొడిపురి చిన్నయ్య, డి.బి.ఎస్.యు చీపురుపల్లి కన్వీనర్ మొందూరు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర మంత్రి అమితాషా రాజీనామా చేయాలి

పాచిపెంట, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:-మండల కేంద్రమైన పాచిపెంట హరిజన వీధి అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘం దళిత సంఘాల నాయకులు కొండంగి చిరంజీవి రావు, డివైఎఫ్ఐ నాయకులు జి ప్రసాద్గి, గిరిజన సంఘం నాయకులు, కొర్ర కళ్యాణ్, మంచాల శ్రీనివాసరావు, సూకూరు అప్పలస్వామి, ఎర్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ పండు, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, నాయకత్వంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ



క్షమాపణ చెప్పాలని తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకార పూర్తి వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ సాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేనని అన్నారు. అంబేద్కర్ అని కన్నా దేవుడికి పూజ చేస్తే పుణ్యం వస్తుంది స్వర్గం వస్తుందని చెప్పడం వెనుక ఉన్న అంతర్యాన్ని ప్రజలంతా గ్రహించాలని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశమంతా నిరసన అగ్రహాలు ఎక్కువవుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఆయనను పూర్తిగా వెనకేసుకొచ్చే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు.అమిత్సాహం కాపాడేందుకు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగడం అంతకన్నా రాజ్యాంగానికి తూట్లు పడవడమేనని అన్నారు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ బీసీ పేదలందరికీ ఉందని ఇప్పటికైనా తమ తప్పులు తెలుసుకొని భారతజాతికి అమిత్ సాక్ష క్షమాపణ చెప్పాలి వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు పోరాటాలకు ప్రజలంతా సిద్ధం కావాలని అంబేద్కర్ ఆశయాలను కాపాడుకోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

# రైతులు పంటల బీమా చేసుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబరు 21, మేజర్ న్యూస్: అపరాలు, మొక్కజొన్న, వరివేసిన రైతులు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం. పూర్ణిమ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలాఖరిలోగా బీమా చేసుకోవడానికి గడువు ఉందన్నారు. మినుము, పెసర పంటకి ఎకరానికి రూ.300, వరిపంటకు ఎకరాకు రూ.630 ప్రీమియం కట్టాలని చెప్పారు. బీమా చేసుకోవడానికి రైతులు ఒన్ బి, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జెరాక్స్ లు, రైతు సేవా కేంద్ర సహాయ కుల ద్వారా జారీ చేయబడిన పంటసాగు పత్రాలు సమర్పించి ఆన్లైన్ చేసుకోవాలని చెప్పారు. పంట నష్టం జరిగితే అపరాలు ఎకరాకు రూ.20 వేలు, మొక్కజొన్న కి రూ.36 వేలు, వరికి రూ.42 వేలు బీమా వస్తోందన్నారు.

# పెద్దగెడ్డ నీటిసంఘం అధ్యక్షురాలుగా గంట్రోతూ పార్వతి



### - నీటి సంఘం ఎన్నికల్లో చక్రం తిప్పిన గూడేపు యుగంధర్




పాచిపెంట, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:- పాచిపెంట పెద్ద గెడ్డ జలాశయం నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం లో ఎన్నికల అధికారి ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ ఓ ప్రభాకర రావు సమక్షంలో ఎన్నిక జరిగింది. పెద్ద గెడ్డ నీటి సంఘం అధ్యక్షురాలు గా పాచిపెంట మండలం పాంచాలి గ్రామానికి చెందిన గుంట్రోతూ పార్వతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ఛైర్మన్ గా యాసర్ల అప్పారావు ను ఎన్నుకున్నారు. అధ్యక్షురా లు గా ఎన్నికైనట్టు సర్టిఫికెట్ అందజేశారు. ఆమెకు నీటి సంఘం డైరెక్టర్ మతల బలరాం పూల దండతో సత్కారం చేశారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆమెను అభినందించారు. పలువురు చర వాణి ద్వారా అభినందనలు తెలిపారు. గూడేపూ యుగంధర్... సారథ్యం లో...:- ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి అనుగ్రహం, ఆదేశాలు మేరకు పాంచాలి సర్పంచ్ టీడీపీ సీనియర్ నేత గూడేపు యుగంధర్ నీటి సంఘం ఎన్నికల్లో అంతా తానై అతను సారథ్యంలో చక్రం తిప్పారు. విజయం సాధించారు. పోటీ లేని ఎన్నికగా అందరినీ ఒకే తాటిపై నడిపించి అధిష్టానం ఎంపిక చేసిన వ్యక్తికి పగ్గాలు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి పోటీకి వై సి పి రాక పోవడంతో అధికార పార్టీలో కొంతమంది పదవి కోసం ఆశిచినప్పటికీ అందరికి అన్ని వర్గాలు వారికి సామాజిక న్యాయం చేసే దిశగా పార్టీ ముందుకు వెళ్తుందనేది మంత్రి సంధ్యారాణి చాటిచెప్పారు.గుంట్రోతు పార్వతికి పదవి ఇచ్చి సామాజిక న్యాయం చేశారు. ఆ ఘనత మంత్రి సంధ్యారాణికే దక్కుతుందని పలువురు ఆమెకు నీరజనాలు పడుతున్నారు. ఒక్క పార్టీ అధ్యక్షుడు తప్ప మిగతా మండల తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొని ఎన్నికలు విజయవంతం చేయడం విశేషం. హాజరైన వారిలో మోసూరు చల్లా కనకరాజు, పి నరసింగరావు, మాదిరెడ్డి మజ్జారావు, పాచిపెంట, పాంచాలి ఎంపీటీసీలు పల్లెడ ఉమామహేశ్వరరావు, పాంచాలి ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ ఎనలేని కృషి

నెల్లిమర్ల, డిసెంబరు 21, మేజర్ న్యూస్:గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ ఎనలేని కృషి చేశారని డైట్ ప్రిన్సిపాల్ పగడాలమ్మ చెప్పారు. వేణుగోపాలపురం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో శనివారం జాతీయ గణిత దినోత్సవం, ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్



శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన సేవలు కొనియాడారు. విద్యార్థులు గణితంలో రాణించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ కె రామకృష్ణారావు భారత వారసత్వ సంపద యోగా ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులు యోగాసనాలు, ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి రవికుమార్, కె సూర్య రావు, మాత రామకృష్ణ, శ్రీనివాసరావు, భారతి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై సైకిల్ యాత్ర

### కోయంబత్తూరుకు చెందిన ముత్తు చిల్వాన్ సైకిల్ యాత్ర

### ముత్తుచిల్వాన్‌ను అభినందించిన వడ్డి మహేష్ తదితరులు

### పర్యావరణ పరిరక్షణకు ఆసియా దేశాల పర్యటన

గరుగుబిల్లి ,డిసెంబర్ 21, మేజర్ న్యూస్: పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ కు చెందిన ముత్తు చిల్వాన్ సైకిల్ పై ఆసియా దేశాల పర్యటన చేస్తున్నారు. ఈపర్యటన లో భాగగా శనివారం మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ కు చేరుకున్నారు. ప్రాణవాయువు అందక ఎవరు మృతి చెందకూడ దన్న లక్ష్యంతో తాను ఈసైకిల్ యాత్రను చేపట్టానని ముత్తు చిల్వాన్ తెలిపారు. కోవిడ్ సమ యంలో ఆక్సిజన్ అందక చాలా మంది మృత్యువాత పడటం తనను కలిచి వేసిందన్నారు. దీంతో 2021 డిసెంబర్ 28వ తేదీన యాత్రను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగముగా పలుచోట్ల మొక్కలు నాటడమే ధ్యేయమని తెలిపారు. ముత్తు చిల్వాన్ చేపట్టిన సైకిల్ యాత్ర ఖడ్గవలస జంక్షన్‌కు చేరుకున్న నేపథ్యంలో వడ్డి మహేశ్వ రరావు (మహేష్) తదితరులు అభి నందించారు.



# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్ .జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మెన్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర నేతృత్వంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చిన్న శ్రీను క్యాంపు కార్యాలయం (సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్) లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని మజ్జి సిరి సహస్ర ప్రారంభించారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో సిరిసహస్ర తో పాటు 42 మంది సోల్జర్స్ రక్తదానం చేశారు. అనంతరం విజయనగరం మండలం పినవేమలి గ్రామంలో ఏబిసిడి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే విజయనగరం పట్టణంలోని చెవిటి, మూగ, అందుల పాఠశాలలో విద్యార్ధుల సమక్షంలో కేకు కటింగ్ చేసి, పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించారు. ధర్మపురి నందు చిన్న శ్రీను క్యాంపు కార్యాలయం ( సిరి సహస్ర రైసింగ్ ప్యాలెస్) లో వివిధ పాఠశాలకు చెందిన పలువురు




విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారందరికీ భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్ సభ్యులు శివ, జగదీష్, సాయి, రామకృష్ణ, దక్షిణామూర్తి పవన్, అశోక్ , రాము, ఆనంద్, సాయి, కృష్ణ, డాక్టర్ శీను, బి.పెంటం నాయుడు,కే. నారాయణ రావు, ఎస్. రామకృష్ణ, ఎం లక్ష్మణ్ నాయుడు, బి. రాజు, వై. శ్రీను, వై. శ్రీను, పి. అప్పలనాయుడు, బి. అప్పలనాయుడు, వివిధ పాఠశాల విద్యార్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు అభిరుచితో ముందడుగు వేస్తే విజయాలు సొంతం

**- నయంత విశ్వవిద్యాలయం సిఇఒ ప్రొఫెసర్ రంజన్ బెనర్జీ - ఘనంగా సెంచూరియన్ 4వ స్నాతకోత్సవ వేడుకలు**



నెల్లిమర్ల, డిసెంబరు 21, మేజర్ న్యూస్: ఏ రంగంలో నైనా విద్యార్థులు తమ అభిరుచిలకు అనుగుణంగా కృషి చేస్తే గొప్ప విజయాలు సాధించగలరని నయంత విశ్వవిద్యాలయం సిఇఒ ప్రొఫెసర్ రంజన్ బెనర్జీ అన్నారు. శనివారం ఉదయం సెంచూరియన్ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇతరులకు చేయూతనివ్వాలన్నారు. మనం ఇతరుల జీవితాల్లో చిరునవ్వులు చూడగలిగినపుడే మనం గొప్ప విజయాలను సాధించినవారమవుతామని అభిప్రాయపడ్డారు. అందుకు తన విజయగాథను వివరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం అధ్యక్షులు ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా విద్యార్థులు సాధించిన విజయాలను ప్రశంసించారు. విద్యావేత్తలు, పరిశోధన మరియు ఆవిష్కరణలలో ప్రపంచ ప్రమాణాల ఆవశ్యకతను చెప్పారు. సెంచూరియన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్య సమగ్ర పాఠ్యాంశాలు, ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ చుట్టూ తిరుగుతుందని అన్నారు. మీ జీవితాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు అని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. ఇక్కడ ప్రపంచస్థాయి ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తోన్నందుకు గర్వంగా ఉందన్నారు. మీరు ఎక్కడ ఉన్నా సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో మీ వంతు సహకారం అందించాలని కోరారు. కేవలం ఏడేళ్ల వ్యవధిలోనే దేశంలో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో ఒకటిగా అవతరించిందన్నారు. ఇది కేవలం చక్కగా రూపొందించబడిన కోర్సు నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్య శిక్షణ, డిజైన్ మరియు తయారీ, ప్రమోషన్ మరియు ఆవిష్కరణలపై దృష్టి పెట్టడం, ఇంక్యుబేషన్ సెంటర్ల స్థాపన, పారిశ్రామికవేత్తలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించడం, స్థానిక నిరుద్యోగ మహిళలు మరియు యువతకు ఉచిత నైపుణ్య శిక్షణను అందించడం, సాఫ్ట్ స్కిల్స్ ఉన్న విద్యార్థులకు ప్లేస్మెంట్ మరియు సేవలను పొడిగించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వర్ సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుప్రియ పట్టనాయక్, ఎపి క్యాంపస్ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, పాలకమండలి సభ్యులు పారిశ్రామికవేత్త కుమార్ రాజా, డాక్టర్ పి.ఎస్.ఠాగూర్, ప్రొఫెసర్ కె.సి.బి.రావు, పిఎన్ఎస్వి నరసింహం, ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, ప్రొఫెసర్ రమణారావు, డీన్లుడాక్టర్ సన్నీడయాల్, డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ పుష్పలత, డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డాక్టర్ అనీల్ కుమార్, ప్రొఫెసర్ శాంతమ్మ, పలువురు అధ్యాపకులు, దేచిరాజు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

సీతానగరం, డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పార్వతీపురం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సీతానగరం హనుమాన్ జంక్షన్ కూడలి వద్ద ఆర్.టి.సీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఆర్.టి.సీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శుక్రవారం నుంచి పార్వతీపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని, ఇక్కడ అరుకు వంటి సుందరమైన ప్రాంతాలు, సహజ సిద్ధ అందాలు ఉన్నాయని అన్నారు. వీటిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే, పర్యాటకులు అధికంగా వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేసారు. పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే రహదారులు ప్రధానమని, కావున రహదారులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం అనేక అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛనును రూ.4వేలకు పెంపుదల చేసి, బకాయిలతో సహా ఒక్కొక్కరికి రూ.7వేలు పంపిణీ చేసిన సంగతిని గుర్తుచేసారు. రాష్ట్రంలో మెగా డిఎస్సీ ద్వారా 16వేల పైచిలుకు పోస్టులు తీయనున్నామని, తద్వారా నియోజకవర్గంలో చాలా మందికి శాశ్వత ఉద్యోగాలు లభించనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నామని, ఇల్లులేని నిరుపేదలకు త్వరలో గృహాలను మంజూరు చేయనున్నామని అన్నారు. అలాగే నియోజవర్గంలో అత్యాధునిక హంగులతో ఒక ఇండోర్, ఒక ఔట్ డోర్ స్టేడియంలు, పార్వతీపురంలో బస్టాండ్, బస్ డిపోను నిర్మించనున్నామని చెప్పారు. ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తోందని, నియోజక వర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మంత్రి వివరించారు. అంతకుముందు పార్వతీపురం మండలం నర్సిపురం వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన డ్రైవింగ్ ట్రాక్ పనులకు మంత్రి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, టిడిపి





మండల పార్టీ నాయకులు సాల హరిబాబు. ఆర్.టి.సీ జోన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఆకాశపు విజయకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి కె.శ్రీనివాసరావు, పార్వతీపురం డిపో మేనేజర్ ఇ.ఎస్.కె.దుర్గ, జిల్లా రవాణా శాఖాధికారి ఎం.శశికుమార్ . టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు.పెదబోగిల వైస్ ప్రెసిడెంట్ కంకణపల్లి అరవింద్. కాసాపేట మాజీ సర్పంచ్ తేలు చంద్రశేఖర టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పెంట సత్యం. సీతానగరం ఆనకట్టు చైర్మన్ తే%శీ%టు అప్పలనాయుడుత. ఇజ్జాడ రాంబాబు. మండల అభివృద్ధి అధికారి త్రివి క్రమారావు . బొమ్మనాయిని లక్ష్మణరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు దుప్పట్ల పంపిణీ

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. పట్టణ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో మూడు లాంతర్లు పైడిమాంబ ఆలయం వద్ద పేదలకు దుప్పట్ల (రగ్గులు) పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందించారని అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారన్నారు. మరలా నాలుగున్నర ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి సేవలు అందించలని ఆకాంక్షించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్ణీత సమయానికి అందేవని అన్నారు. అనంతరం వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. మరలా జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. సంక్షేమ పాలన అందాలంటే ఆయనను ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వి రాజేష్, సంఘం రెడ్డి బంగారు నాయుడు, బొద్దాన అప్పారావు, వెంపడాపు శ్రీను, గదుల సత్యలత, అల్లు చాణిక్య, బండారు ఆనంద్, బుంగ భానుమూర్తి, బాలి కృష్ణారావు, తాళ్లపూడి గణేష్ (పండు), బోడసింగి ఈశ్వరరావు, లంక నరేష్, బైక్ రమేష్, భార్గవ్ తో పాటు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 21 ( మేజర్ న్యూస్): పట్టణంలోని రైతు బజార్ వద్ద ఉన్న నిరాశ్రయుల వసతి గృహాన్ని మాజీ ఎమ్మెల్యే అలజంగి



జోగారావు సందర్శించారు. వైయస్సార్సీపి పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం అయినా వసతి గృహంలో ఉన్నటువంటి వృద్ధులకు, పేదలకు అన్నదానం చేస్తూ జగన్ పై తనకున్న ఔదార్యాన్ని చాటుకున్నారు. తొలుత పట్టణంలో గల వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు మూలకు చేరాయని ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధి సాధించలేదని ఆరోపించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్పర్సన్ గౌరీశ్వరి ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ, నాగమణి తదితరులున్నారు.

# ధ్యానంలో ప్రపంచ రికార్డు

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): ప్రపంచ ధ్యాన దినోత్సవము సంధర్భంగా మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణం లో వున్న హబిల్డ్ యోగ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో జరిగిన ధ్యాన ప్రపంచ రికార్డు స్థానిక ప్రముఖ వైద్యులు నగేష్ రెడ్డికి వరించింది.వారం రోజుల పాటు ఆన్లైన్ శిక్షణా తరగతుల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పాల్గొన్నారు.మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవంగా డిసెంబర్ 21 నీ ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. హాబిల్డ్ యోగ శిక్షణా సంస్థ నిర్వాహకుడు సౌరబ్ బోత్రా ప్రభుత్వ శిక్షకుడు నిర్వహించిన ఈ శిక్షణలో 287711 మంది పాల్గొని ప్రపంచ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నగేష్ రెడ్డి మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన మన మనస్సు ఆందోళన నుండి విముక్తి పొందేలా ప్రశాంతత మరియు శాంతి ధ్యానం వల్ల కలుగుతుంది. ధ్యానంలో వచ్చే ఆనందం ద్వారా మనం ఆనందకరమైన, స్వచ్ఛమైన స్థితిని అనుభవించగలు గుతాము.






ధ్యానం ద్వారా అనేక ప్రయోజనాలు ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. మానసికపరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతి. ప్రశాంతతతో కూడిన మనస్సు, మంచి ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధిచెందుతాయి మరియు మానవుల ప్రతిభ ధ్యానం ద్వారా వికసించడం, దేహానికి అంతర్గత బలం చేకూరుతుందని అన్నారు.

## అపరాల పంటలో బహుళ పంటలు ఆదాయం

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): రబీ సీజన్లో రైతులు వేసుకొని అపరాల పంటల్లో బహుళ రకాల సాగు చేసుకుంటే ఆదాయం పొందవచ్చు అని రీజనల్ తిమోటిక్ లీడ్ ప్రకాష్ అన్నారు. శనివారం అయినా మండలంలోని పెదకొండపల్లి ,సూడిగం పరిసర ప్రాంతాల గ్రామాల్లో పర్యటించి రైతుల్లో అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ సీజన్ లో నవధాన్య విత్తనాలు కోసం రబీలో సీడ్ బ్లాక్ వేసుకుంటే ఖరీఫ్ సీజన్ లో విత్తనాలకు ఇబ్బంది పడకుండా ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా ఇద్దరు రైతులతో పలు రకాల విత్తనాలతో రబీ డ్రై సోవింగ్ చేయించడం జరిగింది. ప్రతీ కేడర్ కనీసం యాభై సెంట్లు వేసి,



సిబ్బంది ఆదర్శంగా వుండాలని సూచించారు. గ్రామంలో ప్రతీ రైతు పప్పుధాన్యాలతో పాటు కట్టె జనుమ, బెండ, తోటకూర, గోంగూర, కొత్తిమీర, ముల్లంగి, వేసుకుని భూమిని 365 రోజులు కప్పి ఉంచాలని, రబీలో పండించిన విత్తనాలు ఖరీఫ్లో నవధాన్యాలుగా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు పి.దేవీ ప్రసాద్ వై.తిరుపతి మండల ఇంచార్జీ జి.తవుడు,రైతులు పాల్గోన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**డి ఈ ఓ తిరుపతిరావు**



పార్వతీపురం రూరల్ డిసెంబర్ 21 ( మేజర్ న్యూస్): ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని పునాది అభ్యసన మరియు సంఖ్యాశాస్త్రంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతిరావు అన్నారు. పట్టణంలో గల కొత్తవలస ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు శిక్షణ తరగతులను శనివారం అయినా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న డిఆర్పిలకు పలు సూచనలు ఇచ్చారు. ఇందులో మొత్తం 54 మంది డిఆర్పి లో మూడు రోజులు పాటు శిక్షణ తీసుకొని ,అంగన్వాడీ కేంద్రాల యొక్క కార్యకర్తలకు ఈ విషయమై ఎఫ్ఎల్ఎన్ కింద 120 రోజులు పాటు సర్టిఫికెట్ కోర్సులు పై అవగాహన కల్పించనున్నారు.

# సంక్షేమ పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి ఆదర్శం

**-మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు**

నెల్లిమర్ల, డిసెంబరు 21, మేజర్ న్యూస్: రికార్డు స్థాయిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీ సీతారామస్వామి దేవస్థానంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలో జగన్ గోత్ర నామాల పేరిట ప్రత్యేక అర్చనలు చేయించారు. నిత్యన్నధాన పథకానికి రూ.5వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ.. గత ఐదేళ్లు ఎన్నో నూతన సంస్కరణలు నాంది పలికి అన్ని వర్గాల ప్రజలకు చేయూతనందించారన్నారు. కోవిడ్ లాంటి క్లిష్ట సమయంలో కూడా సంక్షేమం, అభివృద్ధిని ఆపలేదని గుర్తు చేశారు. మాయ మాటలు చెప్పి అధికారాన్ని చేజిక్కుంచుకున్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కొద్ది నెలల్లోనే చతికలపడిందని ఎద్దేవా చేశారు, ప్రస్తుతం ప్రజలంతా జగనన్న చేసిన మంచిని గుర్తు చేసుకుంటున్నారని..ఇది ఆయన చేసిన మంచి పాలనకు నిదర్శనమన్నారు. అనంతరం గ్రామంలో భారీ కేకును కట్ చేసి జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, సీనియర్ నాయకులు చిక్కాల సాంబశివరావు, మత్స సత్యన్నారాయణ, దంతులూరి గిరిబాబు, వైస్



ఎంపీపీలు పతివాడ సత్యన్నారాయణ, సారిక వైకుంఠంనాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మెన్ కారుకొండ కృష్ణ, ఎస్సీ సెల్ నాయకుడు రేగాన శ్రీనివాసరావు, సర్పంచులు గుంటమాని ఉమ, రేవళ్ల శ్రీనివాసరావు, కర్రోతు వెంకటరమణ, కంచరాపు రాము, రాంబార్కి రామారావు, లెంక గోవింద, నడుపూరి పరిసినాయుడు, మత్స శ్రీనివాసులనాయుడు, ఎంపీటీసీలు రెడ్డి సత్యన్నారాయణ, అప్పలనాయుడు, నాయకులు జమ్ము అప్పలనాయుడు, నల్లి శ్రీను, రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ షరీఫ్ గారికి వినతి పత్రం

మేజర్ న్యూస్ విమాడుగుల : ముస్లిం మైనారిటీలు పడుతున్న పలు సమస్యలపై, శాసనమండలి మాజీ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్ గారికి జిల్లా మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ వినతిపత్రం అందజేశారు. శనివారం పెందుర్తిలోముస్లింలు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి మాడుగుల గ్రామంలో పురాతన మసీదు శథిలావస్థకు చేరుకుందని, మదర్స ఈద్గా లేవని ముస్లింలు పడుతున్న పలు ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లి నిధులు ఇప్పించే విధంగా సహకరించాలని ఆయనను కోరారు. ఆయన స్పందించి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి షేక్ మస్తాన్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆరిలోవలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- గొలగాని శ్రీనివాస్



ఆరిలోవ, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆరిలోవ బాలాజీ నగర్ లో గల 11వ వార్డు వైసీపీ పార్టీ కార్యాలయం లో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు తో కలసి కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.మోహన్ రావు ,ఎం.చిన్నరావు, కె.అప్పారావు ,రాంరెడ్డి ,సూరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెన్నేటి విశ్వనాథం పెద్దేరు రిజర్వేరు చైర్మన్ గా అద్ది పల్లి జగ్గారావు

ఆరిలోవ, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ ): తెన్నేటి విశ్వనాథం పెద్దేరు రిజర్వేరు చైర్మన్ గా అద్ది పల్లి జగ్గారావు వైస్ చైర్మన్ గా ఆర్లి గోవిందరాజు. మేజర్ న్యూస్ వి మాడుగుల శనివారం పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎలక్షన్ జరగా చైర్మన్ ఏకగ్రీవంగా అద్దిపల్లి జగ్గారావు వైస్ చైర్మన్గా ఆర్లిగోవిందరాజును ఎన్నుకున్నారు అనకాపల్లి ఆర్డిఓ సమక్షంలో ఈ



ఎలక్షన్లు జరిగాయి ఈ కార్యక్రమంలో ఆర్ ఎం సి ప్రెసిడెంట్ల లు అందరూ ఏకగ్రీవంగా అద్ది పల్లి జగ్గారావు ను చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ఆర్లి గోవింద్ రాజు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు క్లస్టర్ ఇంచార్జి పుప్పాల రమేష్ బుద్దాల రమణ వడ్డీ రాజ్ కుమార్. సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ మండలాల నుండి నాయకులు నీటి సంఘం నాయకులు టిడిపి బిజెపి జనసేన కూటమి నాయకులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్ను చైర్మన్ వైస్ చైర్మన్ ను పలువురు అభినందించారు.

## ప్రతిష్టాత్మక తాండవ రిజర్వాయర్ చైర్మన్‌గా కరక సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**వైస్ చైర్మన్ గా అనిమిరెడ్డి జోగుబాబు...నూతన కమిటీకి అభినందనలు తెలిపిన. చింతకాయల రాజేష్ బాబు**





నర్సీపట్నం డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లాలోని ఏకైక పెద్ద ప్రాజెక్ట్ అయిన తాండవ రిజర్వాయర్ చైర్మన్ గా నాతవరం మండలానికి చెందిన కరక సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా అనిమిరెడ్డి జోగుబాబు ఎన్నికయ్యారు. ప్రతిష్టాత్మకమైన తాండవ రిజర్వాయర్ కమిటీ ఎన్నికలు నర్సీపట్నం లోని తాండవ రిజర్వాయర్ డివిజనల్ ఆఫీసు నందు శనివారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఏ ప్రేమ స్వరూపరాణి, సహాయ ఎన్నికల అధికారిగా డీఈ అనురాధ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. తాండవ రిజర్వాయర్ చైర్మన్ అభ్యర్థిగా కరక సత్యనారాయణ వైస్ చైర్మన్ అభ్యర్థిగా అనిమిరెడ్డి జోగుబాబు లు మాత్రమే నామినేషన్ వేయడంతో కరక సత్యనారాయణ తాండవ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా అనిమిరెడ్డి జోగు బాబు ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ ప్రకటించారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్నపాత్రుని తనయుడు చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ స్వరూప రాణి డి ఈ అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ కరక సత్యనారాయణకు మరియు వైస్ చైర్మన్ అనిమిరెడ్డి జోగి బాబుకు ఎన్నిక పత్రాలు అందజేశారు. నూతన కమిటీను చింతకాయల రాజేష్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు చైర్మన్, వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 50వేల ఎకరాలకు ఎటువంటి ఆటంకం లేకుండా నీరు అందించే బాధ్యత కమిటీ తీసుకుంటుందని అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రిజర్వాయర్ కు నీరు వచ్చే విధంగా చూస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఈ శ్యామ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం,జీవీఎంసీ, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ ):** ప్రియతమానేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా గౌరవనీయులైన శ్రీ రాజ్యసభ సభ్యులు శ్రీ విజయసాయిరెడ్డి గారు మరియు జిల్లా ఇన్చార్జి , మాజీ మంత్రివర్యులు శ్రీ గుడివాడ అమర్నాథ్ గారు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ మల్ల విజయప్రసాద్ గారు ఆదేశాల మేరకు ఈ రోజు పశ్చిమ నియోజకవర్గం 89వ వార్డ్ లో DK ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్ గారు కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు ఈ కార్యక్రమంలో సాయిరామ్, అప్పారావు, దేవుడుబాబు, తులసి, చిన్నబాబు, అర్జున్, జగనాయకులు, రాంబాబు,శ్రవణమ్మ, కళ్ల మురళ, కంద వాసు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యాలకనుగుణంగా మిల్లర్లు గోనె సంచులను అందించాలి

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ ,డిసెంబరు 21: ధాన్యం కొనుగోళ్ల లో ఏమైనా సమస్యలున్నాయా అని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ రైతులను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఆయన బొండపల్లి మండలం లో ఓంపిల్లి, వేంద్రం రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. అంత సజావుగానే సాగుతోందని, బిల్లులు కూడా రెండు రోజుల్లోనే పడుతున్నాయని రైతులు తెలిపారు. అనంతరం కొరటంలో నున్న అన్నపూర్ణ రైస్ మిల్లును తనిఖీ చేసి మిల్లర్ తో 20 వేల గొనె సంచులను బొండపల్లి మండలం లో రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లర్లు వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు బాంక్ గారంటీ లను సమర్పించాలని, గొనె సంచులను అందజేయాలని ఆదేశించారు.జె.సి తన పర్యటనలో మేరకముడిదాం లో అంబికా ఇండస్ట్రీస్ ను గోనె సంచులు ఇవ్వనందుకు డీ ట్యాగ్ చేశారు. అదే విధంగా పూసపాటి రేగ మండలం లో రెల్లివలస గ్రామం లో భవాని శంకర్



రైస్ మిల్లును బ్యాంక్ గారంటీ లు ఇవ్వనందుకు డీ ట్యాగ్ చేశారు. జె.సి వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మీణకుమారి, తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, ఏడీఏ మహారాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలో పరిష్కార దిశగా దీర్ఘకాలిక చీటింగ్ సమస్య



రావికమతం డిసెంబర్ 21 మేజర్ న్యూస్: హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని పెద్ద మొత్తంలో నగదు తీసుకున్న మహిళ బాధితరాలుకు తిరిగి చెల్లించేందుకు అంగీకరించిందని తాసిల్దార్ బి. వెంకట రమణ తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి కే. వసంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమస్యల పరిష్కార వేదిక లో మత్సవానిపాలెం గ్రామానికి చెందిన బాధితురాలు వద్ద హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని పెద్ద మొత్తంలో తీసుకున్న నగదు మూడు నెలలు లోగా తిరిగి చెల్లించుటకు చీటింగ్ కు పాల్పడిన మహిళ అంగీకరించి శనివారం 50 వేల రూపాయల నగదు చెల్లించిందని తాసిల్దార్ తెలిపారు.. అలాగే జెడ్ కొత్తపట్నం నకు చెందిన చెన్నం రెడ్డి అచ్చయ్యమ్మ, ఆమె సోదరీ లక్ష్మి ల మధ్య పిత్రార్జిత భూముల వివాదానికి సంబంధించి లక్ష్మి సహకరించినందున తదుపరి చర్యలకు జిల్లా కమిటీకి ఈ సమస్యను బదిలీ చేసామన్నారు. కొత్తకోటకు చెందిన నాగేశ్వరరావు భూ సంబంధిత సమస్యను పూర్తిగా పరిష్కరించమని తెలిపారు. కొత్తకోట గ్రామానికి చెందిన ద్వారపరెడ్డి రమణమ్మ కు చెందిన భూ వివాదం పై ఆమె తండ్రి స్పష్టమైన వీలునామా ఉన్నందున కోర్టు పరిధిలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని సూచించమన్నారు. రావికమతం గంజి విజయ్ కుమార్,తట్టబంద గుద్దేటి కుమారీ సమస్యకు సంబంధించి నోటీస్ ఇచ్చినప్పటికీ మండల స్థాయి పరిష్కార వేదిక కు ఇరువురు కూడా హాజరు కాలేదన్నారు.

## 12 వ వార్డు లో వృద్ధులకు భోజనం వితరణ

ఆరిలోవ, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జీవీఎంసీ 12వ



వార్డు కార్పొరేటర్ అక్క రమణి రోహిణి భర్త రామన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మానాన్న వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి ఆశ్రమం లోఉన్న వృద్ధులకి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీ భర్త రామన్, సీనియర్ నాయకులు మోహన్ జ్యోతి ప్రకాష్ వరహాల రావు సంతోష్ ఎటిఎం రాజు యేసు కేశవ సాయి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా సూరకాసుల గోవిందు



నక్కపల్లి, డిసెంబర్ 21 (మేజర్ న్యూస్ ): అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన సురకాసులు గోవిందను జిల్లా అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లా అనుబంధ విభాగల జిల్లా అధ్యక్షులు నియామకం లో గోవిందును నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో గోవిందను కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ నన్ను నమ్మి వైస్సార్సీపీ పార్టీ ఈ పదవి కట్టబెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ లో అందరు ను కలుపుకొని పార్టీ ని బలోపేతం కోసం కష్టపడతానని తెలిపారు. ఈ మేరకు వైస్సార్సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గోవిందను సన్మానించిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పిటిసి గోసలకాసులమ్మ, అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు, తంగెళ్ళ కృష్ణ, గంటా తిరుపతిరావు, పొడగట్ల పాపారావు, పిక్కి తాతలు, పొడగట్ల వెంకటేశ్వరరావు, రోకళ్ళ శ్రీను తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులపై మోడీ ప్రభుత్వం దాడి

**బడా బాబులకు తొత్తుగా మారిన బిజెపి ప్రభుత్వం... సిపిఎం 24వ మహాసభలో.. వై వెంకటేశ్వరరావు**

నర్సీపట్నం డిసెంబర్ 21 మేజర్ న్యూస్: నర్సీపట్నంలో సిపిఎం 24వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాలతో భారీ ర్యాలీ డప్పుల మోతతో నర్సీపట్నం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్న ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ముందుకొచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడిన, నిరసనలు తెలిపిన వారిపై అక్రమకేసులు పెట్టి జైలు పాల్జేస్తోందని తెలిపారు. సిపిఎం అనకాపల్లి 24వ మహాసభ సందర్భంగా శనివారం అబిద్ సెంటర్ లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య హక్కులు, ఉద్యమాలపై అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పిన ప్రధాని మోడీ పదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా, రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా, ఉపాధి కూలీల బడ్జెట్ పెంచకుండా, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించకుండా దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. ప్రపంచంలో భారతదేశాన్ని మూడో స్థానంలోకి తీసుకెళ్తామని ప్రధాని మోడీ ప్రకటించడం ప్రజలను మోసగించడమేనని అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చారని తెలిపారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం అమలుచేయలేదన్నారు. వెనుక బడిన ప్రాంత అభివృద్ధి నిధులు ఈ ప్రాంతానికి ఇవ్వలేదన్నారు.

విశాఖ స్టీల్‌కు సొంత గనులు ఎందుకివ్వరు... ఎంతో చరిత్ర కల్గిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు ఎందుకు కేటాయించడంలేదని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు చేస్తోంది తప్ప పరిరక్షణకు ప్రయత్నించడంలేదని విమర్శించారు. నక్కపల్లి ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు కారుచౌకగా భూములు కట్టబెట్టి,









రాయితీలు కల్పించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి తప్ప ప్రభుత్వరంగ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవాలన్న ఆలోచన లేదన్నారు. చిత్తశుద్దిఉంటే మిట్టల్ స్టీల్ ప్లాంట్ అనుమతులు రద్దుచేసి విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలన్నారు. ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలైన టిడిపి, జనసేన కు చిత్తశుద్ధి ఉంటే స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మిట్టల్ స్టీల్ ను ఏర్పాటుచేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతీసుకొని మిట్టల్ అవసరంలేదని తీర్మానం చేసేందుకు చొరవతీసుకోవాలన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు జనసేన కేంద్రంపై ఒత్తిడి తేవడంలేదన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో వసూలు చేస్తున్న కరెంట్ చార్జీలకు రద్దు చేసే వరకు రాజకీయాలకు అతీతంగా పోరాడాలన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలన్నారు. తక్కువ రేటుకు మందు ఇవ్వడం కాదని, నాణ్యమైన నిత్యావసర సరుకులు ప్రజలకు ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, ప్రజా సమస్యలు, లౌకికతత్వ పరిరక్షణకు బలమైన ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం మాట్లాడుతూ జిల్లాలో మూతపడ్డ తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సహకార సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసినపుడే సాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను పట్టించుకోవడంలేదని అన్నారు. కూటమి ప్రభుత్వ వాగ్దానాల అమలుకు చేపట్టబోయే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ నాన్ షెడ్యూల్ గిరిజన ప్రాంతాలను ఐదో షెడ్యూల్ లో చేర్చాలనా అన్నారు. నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలన్నారు. కిలో జీడీ పిక్కలు 200 రూపాయలు చొప్పున రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంత సహజ వనరులు ప్రయివేటు వ్యక్తుల పరం కాకుండా ఐక్య ఉద్యమాలతో అడ్డుకోవాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి గ్యారంటీ చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి ప్రభావతి మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు, డి వెంకన్న, జి.కోటేశ్వరరావు మాట్లాడారు.పార్టీ సీనియర్ సభ్యులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్ గౌరి, సూర్యప్రభ, జిల్లా కమిటీ సభ్యులు, నర్సీపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రామకృష, సత్తిబాబు, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నానాజీ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 10 కేజీల గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తులు అరెస్ట్

నర్సీపట్నం డిసెంబర్ 21 మేజర్ న్యూస్: జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గంజాయి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. ఎస్సై రాజారావు అందించిన సమాచారం మేరకు అనకాపల్లి జిల్లా లో గంజాయి రవాణ అరికట్టుట లో భాగంగా, నర్సీపట్నం రూరల్ సర్కిల్ సీఐ ఆధ్వర్యంలో, నర్సీపట్నం ముందస్తు సమాచారం మేరకు , మధ్యవర్తులు తో, పోలీసు సిబ్బంది గురందర పాలెం గ్రామం శివారులో చేరుకొని వాహనములును తనిఖీ చేయుచుండగా, చింతపల్లి వైపు నుండి గురందరపాలెం జంక్షన్ వైపుగా నెంబర్ ప్లేట్ లేని వైట్ కలర్ సుజికి ఆక్సెస్ స్కూటీ పై ముగ్గురు ఈ క్రింది తెలిపిన వ్యక్తులు బ్రౌన్ కలర్ చేతి సంచి, స్కూటీ మధ్యలో పెట్టుకొని వస్తుండగా, పోలీసులను చూసి , పారిపోవుచున్న ముగ్గురు వ్యక్తులను, పట్టుకొని, వారితో పాటు స్కూటీ పై ఉన్న బ్రౌన్ కలర్ చేతి సంచిని తనిఖీ చేయగా 10 కేజీ ల గంజాయి ఉందని ఎస్ఐ





తెలిపారు..

**గంజాయి రవాణ లో దొరికిన ముగ్గురు వ్యక్తులు**

మొదటి వ్యక్తి గొర్లి లక్ష్మీ పాత్రుడు రమణ,వయస్సు -21 సం. లు కులం, కె . వెలమ, శివపురం, నర్సీపట్నం టౌన్ మరియు మండలం, అనకాపల్లి జిల్లా, జోకిమ్ బలస్వారీ డిసౌజ బలస్వారీ డిసౌజ, వయస్సు 38 సం.లు, కులం మాదిగ, ఆడార్కర్ చావల్ , సూర్యనగర్, విఖరోలి వెస్ట్, ముంబై, మహారాష్ట్ర స్టేట్ పత్తికొండ గ్రామం, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , మద్దూరి రామ్ చరణ్ మల్లేష్, వయస్సు -20 సం. లు, కులం ఎస్టి భగత, పెయింటింగ్ వర్క్, రేవల్ల గ్రామం, కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా తెలియపరిచినారు. ముగ్గురు వ్యక్తుల నుండి 10 కేజీల గంజాయి స్కూటీ రెండు మొబైల్స్ స్వాతినం చేసుకున్నామని ఎస్సై రాజారావు తెలిపారు.

# రావివలసలో ఘనంగా జగనన్న పుట్టినరోజు వేడుకలు

**పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ముసలినాయుడు, సత్య నారాయణ,తదితరులు**

**పాల్గొన్న సర్పంచ్ బొత్స అప్పడు, ఉపసర్పంచ్ పద్మావతి, శంకర్రావు**





గరుగుబిల్లి ,డిసెంబర్ 21, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావి వలస గ్రామంలో మాజీ ముఖ్య మంత్రి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ సీఎం , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రాపు సత్యనారాయణ మాస్టారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట ముసలినాయుడు, గ్రామపం చాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, ఉప సర్పంచ్ గుంట్రెడ్డి పద్మావతి, తదితరులు కేక్ కట్ చేశారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమా లను నిర్వహించారు. ఈకార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు గంట చిన్ననాయుడు, గంట జగన్నాథ స్వామి ,గుంట్రెడ్డి స్వామి నాయుడు (శంకర్రావు) ,మరడాన వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడు అంటే జగన్..!

**పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర వైకాపా నేత వీసం**



నక్కపల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:నాయకుడంటే మాజీ ముఖ్యమంత్రి జాతీయ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి లాగా ఉండాలని అటువంటి నాయకుడు నాయకత్వంలో కార్యకర్తగా పనిచేయడంలో ఉన్న సంతోషం ఎందులో ఉండదని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అట్టహాసంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం బర్త్డే కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలని చెప్పుకునే గొప్ప అవకాశం మనకు దక్కినందుకు ఆ దక్కిన అవకాశం వెనుక వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే శక్తివంతమైన రాజకీయ నాయకుడు ఉండబట్టి సంతోషం కలుగుతుందని అన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డి కోసం తన పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజలే అంటున్నారని నాయకుడు అంటే జగన్మోహన్ రెడ్డి లాగా ఉండాలని మాటిచ్చాడంటే తప్పని వ్యక్తిని అటువంటి వ్యక్తి ఉండాలని చెప్పుకుంటుంటే సంతోషంగా ఉందన్నారు. కొద్ది రోజుల్లో మంచి రోజులు వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ,జడ్పిటిసి గోశల కాసులమ్మ ,మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు పొడగట్ల పాపారావు, నేతల జయ రత్నకుమారి, సూరకాసులు గోవిందు, గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎల్లేటి సత్యనారాయణ ,కొలనాటి బుజ్జి, కాకర వెంకట్రావు, తోట సత్తిబాబు, ఉప సర్పంచ్ వీసం రాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, దేవరపు వెంకట సత్తయ్య, గొడుగులు బంగార్రాజు, కర్రి బాబ్జి, కోల్నాటి నానాజీ, ముద్దా శ్రీను, తంగేళ్ల కృష్ణ, ఐనంపూడి సురేష్ రాజు, అల్లాడ కొండబాబు, నవర నూకరాజు శర్మ ,ఎంపిటిసి రమణ, పోతంశెట్టి బాబ్జి, సుధా భాస్కర్, కొండబాబు తదితరులు ఉన్నారు.

## సదస్సులో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

చీపురుపల్లి డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : రైతు సదస్సులో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని తహశీల్దార్ ఎన్ రాజారావు అన్నారు. శనివారం మండలంలోని పర్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కృషి చేస్తుందని, గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో ప్రజల భూముల రక్షణ కల్పించే విధంగా ల్యాండ్ గ్రాఫింగ్ యాక్ట్ 2024ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీనిలో భాగంగానే గ్రామ సదస్సులు నిర్వహించి గ్రామాలు వారిగా భూ సమస్యల పైన రైతుల నుండి ఫిర్యాదును స్వీకరిస్తున్నామన్నారు. భూమి కొలతల్లో తేడాలు సర్వే నెంబర్లలో మార్పులు వారసత్వం పేర్లు నమోదు సరిహద్దు సమస్యలు తేడాలు ఏమైనా ఉంటే ఈ గ్రామ సభల్లో రైతులు ఫిర్యాదులు చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు వివరించారు. భూ సమస్యలు లేకుండా రైతులు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. మండలంలో ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా1000కు పైగా వినతులు రైతుల నుంచి స్వీకరించామన్నారు. ఫిర్యాదులను పరిశీలించి మండల, జిల్లాస్థాయిలో పరిష్కరించదగినవి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, టీడీపీ నాయకుడు మహంతి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.




## రహదారి భద్రతపై అవగాహన

**ఎస్ఐ పి రామారావు**




గొలుగొండ మేజర్ న్యూస్ : వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు కొనసాగించాలని తెలిపారు శనివారం మండల కేంద్రమైన గోల్కొండలో రోడ్డు భద్రత మరియు జెండర్ ఆధారికా హింసకు వ్యతిరేకంగా డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలోఅవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ వాహనదారు లు రహదారి భద్రతను కాపాడాలని సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు కూడా అధిక స్పీడుగా వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన ఎంత బాధ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో ఎం కరుణానిధి ఎంఈఓ మూర్తి ఈఓపిఆర్డి శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీలు వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా లోచల సుజాత

**మాజీ ముఖ్యమంత్రి జగనన్న, మాజీ ఎమ్మెల్యే గణేష్‌కు కృతజ్ఞతలు**



గొలుగొండ మేజర్ న్యూస్ : రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా గొలుగొఃడ మండలం మేజర్ పంచాయతీ ఎఎల్ పురం సర్పంచ్ లోచల సుజాతను నియమించారు. ఈ సందర్భంగా లోచలసుజాత మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతాయుతమైన జిల్లా మహిళా అధ్యక్షురాలు పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు కు నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ కు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకంతో అప్పగించిన పార్టీ బాధ్యతలు పట్ల బాధ్యతగా ఉండి గ్రామస్థాయి నుండి వైసీపీ పార్టీని బలోపేతం చేసేందుకు సత్యవంచన లేకుండా కృషి చేస్తానని 2029 సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఆమెఈ సందర్భంగా తెలియజేశారు.

## డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసులు

పార్వతిపురం రూరల్ డిసెంబర్ 21 (మేజర్ న్యూస్):ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన విద్యా సంస్థల్లో జరుగుతున్న గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు తీసుకున్న చర్యలు,తల్లి తండ్రులకు ఇస్తున్న పరిహారం పై పూర్తి స్థాయిలో వాస్తవ నివేదిక నెల రోజుల్లో ఇవ్వాలని రాష్ట్ర సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ(డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ జాతీయ ఎస్టీ కమిషన్ నోటీసు జారీ చేసిందని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ శనివారం తెలిపారు.గిరిజన విద్యా సంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన గిరిజన విద్యార్థుల తల్లి, తండ్రులకు పరిహారం ఇవ్వాలని,ఏ ఎన్ ఎం లను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గత నెల 14న జాతీయ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.దీనిపై స్పందించిన కమిషన్ రాష్ట్ర సంచాలకులు గిరిజన సంక్షేమ (డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ )శాఖ అమరావతి వారికి నోటీసు ఇచ్చిందని , నెల రోజుల్లో వాస్తవాలతో కూడిన నివేదిక ఇవ్వాలని లేదంటే భారత రాజ్యాంగ లోని ఆర్టికల్ 338 ద్వారా తదుపరి చర్యలు తీసుకుంటామని నోటీసు లో పేర్కొన్నారని రంజిత్ కుమార్ చెప్పారు.




# సర్వే శాఖలో అవినీతికి అంతం లేదా.!జగనన్న రాళ్లలో అంకెల గారడీ.!

**అప్పట్లో వచ్చిన రాళ్ళ ఎక్కువ.పాతిన రాళ్ళు తక్కువ.! ఇప్పుడు ఆ లేని రాళ్ళను కూడా ఎరైజ్ చేసినట్లు మోసం.!**

**రాళ్ళు పేర్లు చెరపకుండానే కాంట్రాక్టరుకు కాసులు.! కాంట్రాక్టర్కు కొమ్ము కాస్తున్న అధికారులు.!**

మెరకముడిదాం డిసెంబర్ 21 మేజర్ న్యూస్. అప్పుడూ ఇప్పుడూ, ఎప్పుడైనా సర్వే డిపార్టుమెంట్ లో అవినీతికి అంతం లేదా! అనే ప్రశ్నకు లేదనే సమాధానం వినిపిస్తుంది.గత వైయస్సార్ ప్రభుత్వం లో జగనన్న భూ రక్ష పేరుతో మెరకముడిదాం మండలంలో 21 రెవిన్యూ గ్రామాలు కు 26 వేల169 సర్వే రాళ్ళు మంజూరు చేశారు. మంజూరు అయిన 26 వేల169 సర్వే రాళ్లను మండల సర్వేయర్ అప్పట్లో గ్రామాల వారీగా టార్గెట్లు ఫిక్స్ చేసి చేరవేయడం జరిగినది. అప్పట్లో బుదరాయవలస లో 1620, పెదరవ్యాం లో 1620 భీమవరం లో 1618 సాతాంవలస లో 1620 రాళ్లను మొత్తం 6478 సర్వే రాళ్లను కారణాలు తెలపకుండా వేరే మండలాలుకు ఇచ్చేసినట్లు తెలియ వచ్చింది. అయితే మిగిలిన 19,691సర్వే రాళ్ళు ను పాతించినట్లు అప్పట్లో మండల సర్వేయర్ తెలిజేయడం జరిగింది. మండల సర్వేయర్ చెప్పిన లెక్కలు తప్పులు తడకని పత్రికల్లో వార్తా కథనాలు వెలువడి న నేపథ్యంలో పెద్ద గందరగోళమే జరిగింది. ఆయా రెవిన్యూ గ్రామాలకు మంజూరైన రాళ్లకు, పాతిన రాళ్లకు భారీ వ్యత్యాసం కనపడిన నేపథ్యం లో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో చాలా గ్రామాల్లో రాళ్లు పాత కుండానే గెడ్డల్లోనూ, వాగుల్లో పడేసిన సంఘటనలూ ఉన్నాయి. పూర్తిస్థాయిలో రాళ్లు పాత కుండా కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకున్నారు.




**ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ .!**

సర్వే రాళ్లు పేర్లు చెరపకుండానే డబ్బులు. మళ్లీ ఇప్పుడు అదే దందా మొదలయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సర్వే రాళ్ల పై పేర్లు చెరపడం ఇటు సర్వే అధికారులకు, అటు కాంట్రాక్టర్ కు కాసులు వర్షం కురిపిస్తుంది. కాంట్రాక్టర్ తో సర్వే అధికారులు కుమ్మక్కై లేని రాళ్లను ఉన్నట్లు చూపించి డబ్బులు డ్రా చేయటం ఒక ఎత్తైతే, పూర్తి స్థాయిలో రాళ్లపై పేర్లు చెరపకుండానే బిల్లులు తయారుచేసి పాస్ చేయించుకున్నట్లు మరో ఎత్తు. లోకేషన్ లో ఉన్న రాళ్ల సంఖ్యకు, చెరిపామని చెప్పిన సంఖ్యకు బారీ వ్యత్యాసం ఉన్నట్లు పరిశీలనలో తేలింది. ఈ విషయం లో నిజా నిజాలు బయట పడాలంటే, మండలానికి మంజూరైన రాళ్ళు ఎన్ని, పాతిన రాళ్లు ఎన్ని అన్న లెక్క తేలాలి. అసల విషయానికి వస్తే మండలానికి వచ్చినన్ని రాళ్ళు పాత లేదు. పాతినన్ని రాళ్లుకి పేర్లు చెరపలేదు. కాంట్రాక్టరు కు మాత్రం మండలానికి మంజూరైన మొత్తం రాళ్లకు బిల్లులు చెల్లింపు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పాలకులు ఉదాసీనంగా వ్యవహరించి నంతవరకు అవినీతి ఇలానే ఉంటుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు సమస్యలపై స్పందించి సమగ్ర విచారణ చేయించాలని, బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠముతో ప్రజలు కోరుతున్నారు.

# 2029లో మళ్లీ జగనన్నను సీఎంగా చూడాలన్నదే తమ ఆకాంక్ష

**ఘనంగా జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు.. ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు**

గొలుగొండ మేజర్ న్యూస్ : 2029 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి పార్టీని మరింత పటిష్టంగా చేసేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీపీ గజ్జలపు మణికుమారి , నర్సీపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. శనివారం గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం వృద్ధులకు 50 మందికి దుప్పట్లో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు తో ప్రజలు మన్ననలు పొందారని నాయకులుగా ఇప్పటికీ తమకెంతో గుర్తింపునిస్తుందని గర్వపడుతున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ధైర్యం సాహసం మానవత్వం మాట తప్పకపోవడం పుష్కలంగా ఉన్న డైనమిక్ లీడర్ వైయస్ జగన్ అని మేనిఫెస్టో భగవద్గీత కురాన్ బైబిల్ అని చెప్పి 9 8 శాతం అమలు చేసిన మగధీరుడు అని అన్నారు పిల్లలకు మనమిచ్చే ఆస్తి విద్య అని బలంగా నమ్మి మనబడి నాడు నేడు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్సీ ఐబి టోల్ క్యాబ్లో డిజిటల్ క్లాసులు ప్రవేశపెట్టి 73 వేల కోట్ల తో విద్యాసంస్థల చేసిన గొప్ప దార్శనికుడు వైఎస్ జగన్ అని అన్నారు ముఖ్యంగా వైద్యానికి పెద్ద పీట వేస్తూ 8480 కోట్లతో జగన్ ప్రభుత్వం చేపట్టిన కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలో 17 అని పేదలకు ఆదుకోవడానికి 2. 74 లక్షల కోట్లు ఇచ్చిన మానవతావాది జగన్మోహన్ రెడ్డి అన్నారు చంద్రబాబు నాయుడు హయామంలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు 34 వేలని అదే జగన్ పాలనలో వచ్చిన ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు శాశ్వత ఉద్యోగాలు ఆరు లక్షల 48 వేల 08 7 ఉద్యోగాలు కరోనా మహమ్మారిని ఎదుర్కోవడంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందంటే జగన్మోహన్ రెడ్డి సమర్ధతకు నిదర్శనమని వరుసగా రెండేళ్లు కరోనా రావడం వలన 70 వేల కోట్ల నష్టం వచ్చిన కూడా రాష్ట్రాన్ని తక్కువ అప్పుతో అభివృద్ధిలో పరిగెత్తించారని అన్నారు గత ప్రభుత్వంలో విద్య వైద్యం వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రజలను సంక్షేమ బాటలో మహిళలను సాధికారత దిశగా నడిపించి రైతన్నలకు నిజమైన అన్నదాతలుగా నిలబెట్టి గ్రామ స్వరాజ్యాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గెలుపోవటంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే జననేత జగన్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిటికెల ప్రకాశం వైసీపీ నాయకులు పెదపూడి శివ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మీ స్ఫూర్తి పది మందికి ఆదర్శం కావాలి

## పంచాయత్ రాజ్ కమిషనర్ "కృష్ణ తేజ"



నక్కపల్లి, డిసెంబర్ 21 మేజర్ న్యూస్. మీ స్ఫూర్తి సమాజంలో పదిమందికి ఆదర్శం కావాలని ఆ విధంగా ప్రతి ఒక్క అధికారి ప్రజాప్రతినిధి పనిచేసినప్పుడు మంచి ఫలితాలు చూడగలుగుతామని అందుకు నిదర్శనమే జాతీయస్థాయిలో పంచాయతీలకు ఉత్తమ అవార్డులు రావడం అని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఆధ్వర్యంలో ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డులు అందుకున్న ఆ గ్రామ సర్పంచులు రెడ్డి వరహాలతో పాటు మిగతా సర్పంచ్ తోపాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, కార్యదర్శి నరసింహారాజు లతోపాటు మిగతా పంచాయతీరాజ్ అధికారులను కమిషనర్ కృష్ణ తేజ అభినందించారు. ఈ సందర్భంగా డిపిఓ శిరీష రాణి కమిషనర్ కృష్ణ తేజకు వచ్చిన అవార్డులు సీల్డ్ చూపించారు. చూసినా ఆయన డిపిఓ శిరీష రాణి ని అభినందిస్తూ అనకాపల్లి జిల్లా కే కాకుండా రాష్ట్రానికే మంచి పేరు తీసుకొచ్చారని, ఈ విధంగా మీరు కష్టపడడం పట్ల సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇటువంటి అవార్డులు ఎన్నో రావాలని కృష్ణ తేజ అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయనున్నామని, ఆ ప్రత్యేక కార్యక్రమంలో నేరుగా పవన్ కళ్యాణ్ మాట్లాడతారని కమిషనర్ కృష్ణ తేజ అవార్డులు పొందిన పంచాయతీలకు చెప్పినట్లు తెలిసింది.! పంచాయతీరాజ్ కమిషనర్ ను కలిసిన వారిలో డి ఎల్ పి ఓ మూర్తి పలువురు పంచాయతీ అధికారులు ఉన్నారు.

# జడ్పిటిసి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

పార్వతీపురం రూరల్ డిసెంబర్ 21 (మేజర్ న్యూస్): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆ పార్టీ జెడ్పిటిసి సభ్యులు బలగా రేవతి , సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్ ఆధ్వర్యంలో మండలములోని



తాళ్ల బురిడి గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. జగన్ జన్మదిన సందర్భంగా జడ్పిటిసి రేవతి చేతులమీదుగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు మార్చేందుకు జగన్ మరలా ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,గడిచిన 6 నెలల్లో కూటమి పాలన చూసి ప్రజలు విసిగిపోయారన్నారు. ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా నాయకులు అసత్య ప్రచారాలు చేసి కాలం గడుపుకుంటున్నారని ఆరోపించారు.

# మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి కృతజ్ఞతలు

## జిల్లా వైసిపి ఎస్సీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు

పార్వతీపురం, డిసెంబర్ 21,మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన ఆయన ఇటీవల పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సిఫార్సులు మేరకు జిల్లా మైనార్టీ సెల్ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పార్వతీపురం పురపాలక సంఘానికి చెందిన సీనియర్ నాయకులు షేక్ షఫీ, సరివిట్టి శ్రీనివాసులు ఇరువురినీ నియామకం చేసిన శుభ సందర్భంగా శనివారం వారు మాజీ ఎమ్మెల్యే జోగారావు ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయనకు దుశ్శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీలో కష్టపడిన ప్రతీ ఒక్క నాయకునికి పార్టీలో సముచిత స్థానం ఇచ్చి గౌరవించుకోవడం జరుగుతుంది అని నాయకులంతా కూడా కష్టపడి పని చేసి భవిష్యత్లో వైస్ జగన్ అధినాయకత్వం లో పార్టీ ప్రజల తరుపున పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడాలని ఆయన పిపులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

పార్వతీపురం, డిశంబర్21, మేజర్ న్యూస్ : మహిళలకు చట్టాలపై అవగాహనా కలిగిన ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ అధ్యక్షులు ఎస్.దామోదరరావు అన్నారు. శనివారం కొమరాడ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ మహిళా కమీషన్ – జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మోసపోకుండా జాగృతం చేసేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమాజంలో మహిళల గృహ హింస, వరకట్న వేధిపులు,మహిళల అపహరణ, యాసిడ్ దాడులు,మానభంగాలు జరగకుండా మహిళా చట్టాలను ప్రభుత్వాలు అత్యంత పటిష్టంగా రూపొందించడం జరిగిందన్నారు.మహిళ మానసికంగా చైతన్యవంతులైనప్పుడే కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహించగలరని పేర్కొన్నారు.




మహిళల రక్షణ కొరకు రాజ్యాంగం ప్రత్యేక చట్టాలు రూపొందించిందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడమే కాకుండా న్యాయవాదిని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ర్యాగింగ్ చట్టవిరుద్ధమని, విద్యార్థినులను ర్యాగింగ్ పేరిట వేధిస్తే ధైర్యంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్య జాస్పిన, రిసోర్స్ పర్సన్స్ టి.జోగారావు, ఎమ్. స్రవంతి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జి.వెంకటరావు, జిల్లా లేబర్ అధికారి వెంకటేశ్వరరావు, కొమరాడ సబ్ ఇన్స్పెక్టర్ కె.నీలకంఠం, కొమరాడ, మండలాభివృద్ధి అధికారి ఎమ్. మల్లికార్జున రావు, కొమరాడ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

పార్వతీపురం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :వెనుకబడిన పార్వతీపురం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని రాష్ట్ర రవాణా, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి ఎం రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం పార్వతీపురం నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద తొమ్మిది కొత్త బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెరుగైన ప్రయాణ రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మంత్రి అన్నారు. ఆర్టీసీకి కార్మికులు ప్రయాణికులు రెండు కళ్ళని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యక్షత చూపుతామన్నారు అనంతరం నర్సిపురంలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడినుంచి సీతానగరం వెళ్లి బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పార్వతీపురం ఎస్విడి కళాశాల వద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమని అందుకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే అన్నారు. వెనుకబడిన జిల్లా అభివృద్ధికి రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి ప్రత్యక్షత చూపడం మన అదృష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరిగారు(విప్) టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఇష్టంతో చదవండి...మార్కులు మీవే

**ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ వెల్లడి.. కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలి డాక్టర్ సూర్యప్రకాష్**

**ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణులు కావాలి... ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆకాంక్ష**



గరుగుబిల్లి,డిసెంబర్ 21,మేజర్ న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీ క్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించా లని... అదేవిధంగా ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణలు కావా లని మండల పరిధిలోని రావుపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ కేర్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గుళ్ళ సూర్య ప్రకాష్ ఆకాంక్షించారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం పదవతరగతి చదువు తున్న విద్యార్థులకు స్టడీ మెటీరి యల్ అందజేశారు. పదవతరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి ఐదువేల రూపాయలు పారితోషకం అందజేయనున్నామని ఈసందర్భంగా డాక్టర్ సూర్యప్రకాష్ ప్రకటించారు. అనంతరం డాక్టర్ సూర్యప్రకాష్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఇష్టంతో చదివితే విషయ అవగాహన సులభంగా వస్తుందని తద్వారా మార్కులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో విద్యార్థులు ఏకాగ్రతతో వినాలని, సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇష్టంతో చదవాలని, ఇష్టంతో చేసే పని సులభంగా ఉంటుందని డాక్టర్ సూర్యప్రకాష్ చెప్పారు. పదవత రగతి విద్యార్థులు శత శాతం ఫలి తాలు సాధించి ఇటు పాఠశాలకు, అటు గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో రావుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుళ్ళ కాశినాయుడు, ఉపాధ్యాయులు బొత్స రవికుమార్ గుల్ల శంకర్రావు, బొంతాడ జానకి, బోను శివకృష్ణతోపాటు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

## మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీలో పరిష్కారం దిశగా

# దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారం

### స్పెషల్ ఆఫీసర్ ఎం సామ్యూల్

గొలుగొండ మేజర్ న్యూస్. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మండలంలో ఉన్న భూ సమస్యలు ఇతర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ డిఎఫ్ఓ ఎం.శామ్యూల్ పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిమండల అభివృద్ధి కార్యాల యంలో శనివారం ప్రత్యేకంగా సమా వేశం ఏర్పాటు చేశా రు. సమావేశంలో మండలంలో రెండు భూ సమస్యలు ప్రజలు తీసుకురావ దంతో రెండిటిని పరి ష్కరించడం జరిగిం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఏవో బి సత్యనారాయణ రేంజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# పేరిపిలో కూలిన పూరిల్లు మిద్దె

చీపురుపల్లి డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా మండలంలోని పేరిపి గ్రామంలో గడి వీధికి చెందిన రెడ్డి తౌదు, రెడ్డి రమేష్ ల మిద్దె ఇల్లు వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో కూలిపోయింది. కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.



పేరిపి గ్రామస్తులు ఎలకల అప్పారావు, గ్రామ మాజీ ఎంపీటీసీ మోపాడ తేజేశ్వరరావు ఈ మేరకు తహశీల్దార్ దృష్టికి తీసుకు వచ్చారు.

తహశీల్దార్ ఎన్ రాజారావు వీఆర్వోని పంపి నివేదికను తయారు చేస్తున్నామన్నారు. వర్షాల కారణంగా మండలంలో ఎటువంటి గృహ సముదాయాలు దెబ్బతిన్న స్థానిక వీఆర్వోలకు తెలియజేయాలని ఈ సందర్భంగా తహశీల్దార్ కోరారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక న్యాయస్థానం

### - విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ

అనకాపల్లి, డిసెంబర్ 21, మేజర్ న్యూస్: విద్యుత్ వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ఏర్పాటు చేసిందని సీజీఆర్ఎఫ్ ఛైర్మెన్, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి సత్యనారాయణ అన్నారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాల సమీపంలో గల 33/11 కేవీ కశింకోట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శనివారం ప్రజలతో మమేకమై నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక(సీజీఆర్ఎఫ్) కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యుత్ వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కసింకోట డివిజన్ పరిధిలోని వినియోదారులతో మాట్లాడుతూ శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలు విభజన అనంతరం 11 జిల్లాలుగా మార్పుచేందాయని అన్నారు. సదరు జిల్లాల్లో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవా లోపాలను సత్వరం పరిష్కరించేందుకే సిజిఆర్ఎఫ్ ను 2005 లోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ న్యాయస్థానానికి ఛైర్మెన్ గా నేను వ్యవహరిస్తూ విద్యుత్ పంపిణీ సేవల్లో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి సమస్యలు ఉన్న 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేసి ఆయా




సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యుత్ అధికారికి తమ సమస్యను తెలియజేసి వినియోగదారుడు ఫిర్యాదు చేయాలన్నారు. సమస్యలను న్యాయస్థానం పరిశీలించి 60 రోజుల్లోగా పరిష్కారాన్ని చూపుతోందన్నారు. కాగా ఈ వేదికలో వినియోగదారులు పాల్గొని కొత్త మీటర్లు, కనెక్షన్ లో వోల్టేజీ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారన్నారు. 2006 నుంచి 2024 వరకు 107 మంది వినియోగదారులకు 14 లక్షల 26 వేల 650 రూపాయలను నష్టపరిహారంగా అందజేశామన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి 8,264 ఫిర్యాదులు అందాయని వాటిని త్వరలోనే పరిష్కరించే దిశగా విద్యుత్ శాఖ అధికారులు అంతా కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం ఏఎంఏఎల్ కళాశాలలోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి సోలార్ విద్యుత్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కశింకోట డివిజన్ ఈఈ రామకృష్ణ, టెక్నికల్ సభ్యుడు మసిలామని, ఏఓ మధు, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, సెక్షన్ కార్యాలయంలో పనిచేస్తున్న ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ నెలా అనీమియా కేసులు తగ్గాల్సిందే : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :జిల్లాలోని అనీమియా కేసుల్లో ప్రతీ నెలా తగ్గుదల కనిపించాల్సిందేనని వైద్యాధికారులు, ఏఎన్ఎంలకు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తేల్చిచెప్పారు. ముఖ్యంగా గర్భిణీల్లో రక్తహీనత ఉండరాదని, కనీసం 11 శాతంకు తగ్గరాదని స్పష్టం చేశారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించిన, గర్భిణీలో రక్తహీనత ఉన్నట్లు నిర్ధారణ అయితే స్థానిక వైద్యాధికారి, ఏఎన్ఎం, అంగన్వాడీలపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనీమియాపై వైద్యాధికారులు, సీడీపీఓలు, వసతి గృహ సంక్షేమ అధికారులు,ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అనీమియాను నివారించేందుకు పోషకాహారాన్ని, మందులను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నప్పటికీ నివారణ ఉండకపోవడంపై కలెక్టర్ ప్రశ్నించారు. ఇకపై వైద్యాధికారులు అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతీ నెలా తగ్గుదల కనిపించాలని, సాధించిన ప్రగతి నివేదికను తమకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాలోని విద్యార్థినులకు ఎప్పటి కప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి,అనీమియా సమస్య లేకుండా చూడాలని, అయినప్పటికీ ఉన్నట్లయితే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ నెలా రక్త శాతం పెరుగుదల కనిపించాలని, లేకుంటే సంబంధిత వార్డెన్లపై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రుల పరిధిలో అనీమియా కేసుల నివారణకు అనీమియా యాక్షన్ కమిటీ, వైద్యాధికారి, సీడీపీఓ, ఏఎన్ఎంలు సమావేశమై నివారణ చర్యలు చేపట్టి కేసులు తగ్గేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్త హీనత నివారణ బాధ్యత మహిళా శిశు సంక్షేమ శాఖదే అన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

పేద, బడుగు బలహీన వర్గాల నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బొబ్బిలి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బొబ్బిలి మాజీ శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును మాజీ ఎమ్మెల్యే శంబంగి చేతులు మీదుగా కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయా నేత, పేద, బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి కి ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతీ పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో పరిపాలన అందించారని తెలిపారు. పేదింటి పెద్ద కొడుకుగా, అవ్వ, తాతల ముద్దు బిడ్డగా, అడపడుచుల్లో అన్నగా, విద్యార్థులకు మేనమామ గా, రైతులపాలిటీ ఆపద్బాంధవుడిగా, ప్రజా సంక్షేమ సారథి గా, రాజశేఖర్ రెడ్డి ఆశయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని చిరునామాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గమ నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, ఎమ్మెల్యే సోదరుడు వేణు గోపాల్ నాయుడు, ఎంపిపి శంభంగి లక్ష్మి, జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి, వైస్ ఎంపిపి అరసాడ శంకర్రావు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనకాపల్లి జాయింట్ కలెక్టర్ ఆగ్రహానికి గురయ్యే వీఆర్వో ఎవరో?

రావికమతం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

రెవెన్యూ సంబంధిత సమస్యలు పై మండలంలో ఎక్కువ సంఖ్యలో అందుతున్న ఫిర్యాదులకు సంబంధించిన గ్రామాల వీఆర్వోల పై జాయింట్ కలెక్టర్ ఇటీవల సీరియస్ గా ఉన్నరని తెలిసింది. గత ప్రభుత్వ హయాములో రీ సర్వే జరిగిన గ్రామలలో నిర్వహించిన గ్రామ సభలలో అత్యధికంగా ఫిర్యాదులు అందిన గ్రామాల వీఆర్వో, సచివాలయ సర్వేయర్ లపై ఇటీవల జరిగిన జిల్లాస్థాయి రెవెన్యూ అధికారుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది . గ్రామస్థాయి అధికారుల నిర్లక్ష్యం వలనే తప్పులు చోటుచేసుకున్నాయని ఆమె అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. మండలంలో రీ సర్వే పూర్తయిన 19 గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో అందిన దరఖాస్తులు వివరాలు పై నివేదికలు ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నప్పటికీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సమస్యల పైన నివేదికలు కోరినట్లు తెలుస్తుంది. ఇటువంటి సమస్యలపై నివేదిక తయారీలో మండల రెవెన్యూ అధికారులు నిమగ్నమై ఉన్నారని బోగట్ట. దీని ఆధారంగా ఎవరిపై వేడుపడనున్నదో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ డే



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మ్యాథమెటిక్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం అధ్యక్షత వహించి మాట్లాడుతూ, మ్యాథ్స్ జీవితంలో ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులందరూ మ్యాథ్స్ ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని అన్నారు. దీనిలో భాగంగా కళాశాల మ్యాథమెటిక్స్ లెక్చరర్ తులసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మ్యాథమెటిక్స్ ప్రతి వ్యక్తికి ఉపయోగకరం అని, అన్ని రకాలుగా మ్యాథ్స్ ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తూ ఉంటారని, అదేవిధంగా శ్రీనివాస్ రామానుజన్ కృషి వల్లనే ఈ మ్యాథమెటిక్స్ డే ను నిర్వహిస్తున్నామని వివరించారు. దీనిలో భాగంగా విద్యార్థులు మ్యాథమెటిక్స్ సంబంధించి అనేక ప్రాజెక్టులను తయారు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకురాలు ఏ. శ్రీవాణి, స్వరూప, కల్పన ,అశోక్ కుమార్ ,సత్య రావు చిన్నారావు, కృష్ణారావు ,సింహాచలం, శాంత ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల

## లైఫ్ సైన్స్ విద్యార్థుల పరిశోధనకు గుర్తింపు

విశాఖపట్నం 21, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



డా. లంకపల్లి బుల్లయ్య కళాశాలలో శనివారం బీయస్సీ లైఫ్ సైన్స్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పరిశోధనాత్మకంగా సాధించిన విశేషమైన విజయాన్ని అభినందించు సదస్సును ఏర్పాటు చేసారు. లైఫ్ సైన్స్ విద్యార్థులు బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ నుండి టి. హర్షిత, ఎ. తేజాంబిక్, జె. కార్తికేయ, ఎం. అశ్విని తమ పరిశోధనలలో విజయ సాధించారు. వారికి ఈ పరిశోధనలలో డా. బి. మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ డాక్టర్. బి. శైలజ, జువాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకితభావంతో తమ సహకారం అందించారు. విశాఖపట్నం తీరంలో సముద్రపు గడ్డి పచ్చిక భూములను పునరుద్ధరించే బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్స్ పయనీరింగ్" అనే అంశంపైన వీరు పరిశోధనలు నిర్వహించారు. స్టూడెంట్ సొసైటీ ఫర్ క్లైమేట్ చేంజ్ అవేర్‌నెస్, సీడ్స్ ఆఫ్ పీస్ యుఎస్ఎ సంయుక్తంగా నిర్వహించిన పోటీలో ఈ పరిశోధనలకు గాను వారు క్లైమేట్ ట్యాంక్ యాక్సిలరేటర్ పోటీలో ఎంపిక చేయబడ్డారు, ప్రాజెక్ట్‌పై తదుపరి అధ్యయనాల కోసం విద్యార్థులను 2025 ఫిబ్రవరి నెలలో 10 రోజుల ఫెలోషిప్ కార్యక్రమానికి యుఎస్ఎ పంపుతున్నారు. ఈ విద్యార్థులు ఒడిషా రాష్ట్రంలోని లోని చిలికా సరస్సు నుండి హాలోఫిలా ఓవాలిస్, హాలోడ్యూల్ పినిఫోలియా అనే రెండురకాల సముద్రపు గడ్డి జాతులను ఎంపిక చేసి, వాటికి అనుకూలమైన వాతావరణ పరిస్థితులను కల్పించి వాటిని ల్యాబ్‌లోనే సాగు చేసారు. వాటి సత్ఫలితాలు ఆధారంగా సాగు చేసిన గడ్డి జాతి రకాలను నగరంలోని తీర ప్రాంతంలో తిరిగి నాటటం ఈ బృందం చేపట్టిన పరిశోధనలోని తొలి దశ అని వారు ఈ సందర్భంగా తెలియచేసారు. వాతావరణం లోని కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని గ్లోబల్ వార్మింగ్‌ను ( వేడిమిని) తగ్గించడంలో సహాయపడటం ఈ పరిశోధనా ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ప్రయత్నాలకు తగిన గుర్తింపు రావటమే కాక ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతంలో ఏకైక జట్టుగా, దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు జట్లలో ఒకటిగా నిలవటం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటు పరిశోధనలో పాల్గొన్న విద్యార్థి బృందాన్ని కళాశాల పాలక మండలి, అధ్యాపకులు అభినందించారు.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - పేదలకు చీరలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి





గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో చిన్న మేరంగి లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ, గత 5 ఏళ్ళు జగనన్న పాలన రాష్ట్రంలో ఎలా సాగిందో చూశామని, కూటమి ప్రభుత్వం వచ్చి 6 నెలల్లో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా జగన్ ఉండి ఉంటే బాగున్ను అనే మాట ప్రతి పేదవాడి దగ్గర వింటున్నామన్నారు. అటువంటి మంచి పరిపాలన అందించిన జగనన్న పది కాలాల పాటు చల్లగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురంలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న బిఎస్సార్ కళింగ వైశ్య కళ్యాణ మండపంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఎంపీపీ కే.దీనమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దీనమయ్య మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లు శేఖర్, లక్ష్మణ్ రావు, నాయకులు ఎన్. గోపాల్, ఎద్దు మురళి, బిఎల్, పలువురు సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా మత్స గోదావరి

### వైస్ చైర్మన్‌గా పెంట సత్యం ఎన్నిక



మక్కువ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

సాలూరు నియోజకవర్గ పరిధిలో ప్రతిష్టాత్మకమైన వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ గా మక్కువ మండల ,తూరుమావుడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు మత్స గోదావరిని ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం నాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రాజెక్టు ప్రెసిడెంట్ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో ప్రాజెక్ట్ పరిధిలో గల ఆయు కట్టి సంఘాల ప్రెసిడెంట్లు , వైస్ ప్రెసిడెంట్లు ఎన్నికల అధికారి మహమ్మద్ గయాజుద్దీన్ , ప్రాజెక్ట్ డి ఈ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ చైర్మన్ గా మత్స గోదావిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ వైస్ చైర్మన్గా కవిరిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు పెంట సత్యం టీచరు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విఆర్ఎస్ ప్రాజెక్ట్ చైర్మన్గా , వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మత్స గోదావరిని, పెంట సత్యంతో పాటు నియోజకవర్గ పరిధిలో గల పాచిపెంట మండలం పెద్ద గెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్గా ఎన్నికైన గుర్రోతు పార్వతమ్మ , వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన యాసర్ల అప్పారావు , అలాగే ఆంద్ర ప్రాజెక్ట్ చైర్మన్గా ఎన్నుకోబడిన కోడి సతీష్ కుమార్ , వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడిన పి గంగుడయులను గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అభినందించారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు




పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం మరియు ప్రపంచ ధ్యాన దినోత్సవం ప్రధానోపాధ్యాయులు మీసాల సూర్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొండ ప్రాంతీయ ఉప విద్యాశాఖ అధికారి కృష్ణ మూర్తి పాల్గొని గణిత ప్రాధాన్యతను తెలియజేశారు. గణితం ధ్యానం రెండింటి గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. గత రెండు దశాబ్దాలు నుండి పాఠశాల తరగత గదిలో విద్యార్థులకు ధ్యానం మూడు నిముషాలు చేయించడం జరుగుతుందని సంస్కృత ఉపాధ్యాయులు శంకర్రావు తెలియజేశారుగణిత ఉపాధ్యాయులు. అప్పారావు సంధ్యారాణి గణితపోటీలు పెట్టి బహుమతులు ముఖ్య అతిథిచే విద్యార్థులకి అందజేశారు నారాయణరావు బాబురావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్వా చార్జీలు తగ్గించాలి




పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

పెరిగిన విద్యుత్ బిల్లులు ఉపసంహరించాలని కరెంటు చార్జీలు భారాలను తగ్గించాలని వివిధ వర్గాల ప్రజలు ఐక్య పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు సిపిఎం పాలకొండ మండల జనరల్ బాడీ సమావేశం సందర్భంగా పాలకొండ నవోదయ నగర్ లో సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు కమిటీ కార్యవర్గ సభ్యులు దావాల రమణారావు మాటాడుతూ స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు చంద్రబాబు గారు, నారా లోకేష్ గారు పిలుపునిచ్చారని, అధికారంలోకి వచ్చాక దుడ్డు కర్రలతో ప్రజలపై బాదుడుకు దిగారని అన్నారు. ట్రూ ఆప్ సర్దుబాటు ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో విద్యుత్ చార్జీలను వడ్డిస్తున్నారని, అసలు కంటే కొసరే అధికంగా జనం పై పడుతుం దన్నారు. అక్టోబర్ లో 386 రూపాయలు బిల్లు వచ్చిన ఓ వినియోగదారుడుకి, నవంబర్లో పది యూనిట్లు తగ్గిన 503 రూపాయలు కరెంటు బిల్లు రావడం దారుణం కదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఆ పని చేయడం లేదన్నారు .గత ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారాలు మోపితే ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక ఇంకొక మాట మాట్లాడటం సరికాదన్నారు. తక్షణమే ఉపసంహరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఆదానీతో జరిగిన విద్యుత్తు ఒప్పందాల వల్ల ప్రజలపై అదనంగా లక్ష కోట్ల రూపాయలు భారాలు మోపడానికి సిద్ధపడటం దారుణమని పేర్కొన్నారు .అమలు చేస్తున్న చంద్రబాబు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మిస్తామ న్నది హాస్యాస్పద మని, ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయా లని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ పాలకొండ మండల కమిటీ సభ్యులు ఏ లక్ష్మణ రావు, ఏ భాను సుందర్ కాద రాము దూసి దుర్గారావు బి వాణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రైతు సాధికార సంస్థ జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారంలో భాగంగా ఆర్వైఎస్ఎస్ గుమ్మలక్ష్మీపురం మోడల్ మండల్ టీం లీడర్స్ అయిన వై.గణేష్ శరత్ చంద్ర జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన పరిచారు. ఈ సందర్భంగా గణేష్ శరత్ చంద్ర మాట్లాడుతూ, పిల్లలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా బాల్యవివాహాలు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల చరిత్ర అధ్యాపకురాలు ఏ. శ్రీవాణి మరియు సత్యారావు, శాంత, సింహాచలం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల విజయమే ఐతమ్ విజయం: డైరెక్టర్ నాగేశ్వరరావు





టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసిన పూర్వపు విద్యార్థులు ఐతమ్ అభివృద్ధికి వెన్నెముకని కళాశాల డైరెక్టర్ ప్రొఫె సర్ వి.వి. నాగేశ్వరరావు అన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన 21వ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశంలో ఆయన ముఖ్యఅతిదిగాపాల్గొని ప్రసంగించారు. వివిద స్థాయిల ఉద్యోగాల్లో స్థిరపడిన వారు, స్టార్టప్లు లేదా ఇతరత్రా రంగాల్లో స్థిరపడ్డ వారంతా ఐతమ్ కళాశాలకు, విద్యార్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పాటు ను అందించాలన్నారు. విద్యార్థుల విజయమే కళాశాల విజయమని చెప్పారు. 95 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని ఉన్నత విద్య లేదా స్టార్టప్లపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేయుటకు యాజమాన్యంతో పూర్వపు విద్యార్థులు కలిసి పనిచేయాలన్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న మౌళిక వసతులు ప్రత్యక్షంగా తెలుసుకొనుటకు ఈ పూర్వపు విద్యార్థుల సదస్సును కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునిక లైబ్రరీ, ప్రత్యేకంగా ప్లేస్మెంట్ శిక్షణా కేంద్రం, స్టార్టప్ కోసం ఇంకుబేషన్ సెంటర్లను అభివృద్ధి చేశామన్నారు. బిటెక్,ఎంటెక్, డిప్లొమో, మేనేజ్మెంట్, ఎంసిఎ కోర్సులు ఐతమ్లో నేర్చుకొనే అవకాశాన్ని కల్పించామన్నా రు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అల్యూమినీ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.యుగంధర్, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎం.ఎన్.ఎస్ కుమార్, డీన్లు, హెచ్చడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులను మోసగిస్తే, జైలు శిక్ష తప్పదు

### -మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షులుధనుంజయరావు




ఆమదాలవలస, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

వస్తువుల సేవలో, వాటి సామర్థ్యం నాణ్యత ధరలో ఏ వ్యాపారైనా వినియోగదారుడిని మోసగిస్తే జైలు శిక్ష తప్పదని సీనియర్ జర్నలిస్టు, న్యాయవాది, మండల వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు టి. ధనుంజయరావు అన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా ఆమదాలవలస పట్టణంలోని లక్ష్మీ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1986లో ఏర్పాటైన వినియోగదారుల రక్షణ చట్టం 2019లో సవరణ చేసి వినియోగదారులకు మరింత రక్షణ కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. వ్యాపారులు వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడితే ఈ చట్టం జరీమానా జైలు శిక్షలు విధిగా విధిస్తుందని పేర్కొన్నారు. వినియోగదారుల వివాదాలను పరిష్కరించే పరిపాలన వ్యవస్థగా, ప్రక్షాళనం చేసి ఈ కొత్త చట్టాన్ని రూపొందించారని ఫోరం అధ్యక్షుడు ధనుంజయ రావు వివరించారు. ఎవరైనా వ్యాపారులు మోసపూరిత ప్రకటనలు చేస్తే ఆరు నెలలు జైలు, 20 లక్షల వరకు జరిమానాలు విధిస్తారని పేర్కొన్నారు. ఈ కామర్స్ వినియోగదారులకు ఈ చట్టం మరింత భద్రతను ఇస్తుందని వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు బాధ్యతలు పై నిర్వహించిన వకృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి రామకృష్ణ, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని కళాశాలలపై కఠిన చర్యలు :ఆర్ ఐ ఓ దుర్గాప్రసాద్

నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

నరసన్నపేటలో ప్రభుత్వ గుర్తింపు లేని కళాశాల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐఓ దుర్గాప్రసాద్ తెలియజేశారు. నిర్వాహకులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారము చర్యలు తీసుకుంటామని అన్నారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని పరీక్షలు నిర్వహించే ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ కళాశాలలలో తమ పిల్లలను ప్రవేశం చేసేటప్పుడే కళాశాలల వివరాలు సమగ్రంగా సేకరిస్తే నేడు ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నం అయ్యేవి కావని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కళాశాలలో ఎటువంటి బోధన చేపట్టకూడదని, ప్రవేశాలు నిర్వహించకూడదని ఇటువంటి చర్యలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో ఆయన ఆదేశించారు.

## సంక్షేమ పథకాలకు కూటమి ప్రభుత్వం తూట్లు

### -జగన్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, డిశంబర్ 21, మేజర్‌న్యూస్



కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. మండల వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ దళపతి వైయస్ జగన్మోన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిందన్నారు. వైసీపీ హయాంలో ఖరీఫ్ విధానంలో రైతులకు మేలు జరిగినట్లు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు , రొట్టెలు పంచి పెట్టారు. పేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంధాలాయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి బుర్లె శ్రీనివాసరావు,కలమట రమేష్ , గండివలస ఆనందరావు, సొంట్యాన తమ్మినాయుడు, వడమ శ్రీనివాసరావు, వి లక్ష్మీనారాయణ,నిమ్మగడ్డ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోండి

### - ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు: పిన్నింటి



రణస్థలం, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్

రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో తుఫాను కారణంగా పాత స్కూల్ బిల్డింగులు పాడవడం వల్ల పిల్లల్ని పక్క బిల్డింగుకి తరలించడం జరిగింది. దాని మరమ్మత్తు తొందరలోనే చేస్తామని, మరియు సచివాలయంలో స్టాఫ్ అందరూ ఉండాలి అని పంచాయితీలో ఎటువంటి విపత్తు జరగకుండా, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ చంద్రశేఖర్, విఆర్ఓ జగన్నాథం, హెచ్ఎం రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా వై యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



టెక్కలి, డిసెంబర్ 22, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో అక్కవరం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం లో దువ్వాడ శ్రీనివాస్ మరియు మాధురి ఆధ్వర్యంలో వై యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రక్తదానం శిబిరం, అన్నదానం, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

## - సిపిఐ పార్టీ డిమాండ్



బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని సిపిఐ జిల్లా జిల్లాకార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. శనివారం పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత, దేశంలో అసమానతలు తొలగించడానికి తన జీవితకాలమంతా కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమనపరిచేలా రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వ్యాఖ్యలను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. అమిత్ షా పై గుజరాత్ రాష్ట్రంలో నమోదైన కేసులు గురించి చట్టసభలలో ఏనాడు చర్చ జరగలేదని, అటువంటి నేర చరిత్ర కలిగిన అమిత్ షా భారత దేశ రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. భారత రాజ్యాంగం ద్వారా హెూం మంత్రి పదవిలో కూర్చున్న అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి తన మతోన్మాద రాజకీయ ఎజెండాను అమలు చేయడంలో భాగంగా ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిని సమర్థించడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ పై మరెవ్వరు అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండాలంటే అమిత్ షాపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత రైతులకు పలు సూచనలు చేసిన ఏ ఓ



లక్కవరపుకోట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మండలములోని చందులూరు, మార్లపల్లి, ఎల్ కోట గ్రామాల్లో శనివారం ప ర్యటించి తుఫాన్ ప్రభావిత మయిన రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించటం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి ఏ ఓ స్వాతికుమారి తెలిపారు రైతాంగం అందరికీ పంటల బీమా కింద మినుములు, పెసలు కు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది తెలిపాను అని దానికి కావాల్సిన పత్రాలు రైతులు వారి యొక్క బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాస్ బుక్ జిరాక్స్, మరియు పంట వేసినట్టు ధ్రువీకరణ పత్రము ఏరియాస్ తెలియజేసే సర్టిఫికెట్ని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా తీసుకొని బ్యాంకు గాని, మీసేవ కేంద్రానికి గాని, కామన్ సర్వీస్ సెంటర్కు గాని వెళ్లి నమోదు చేసుకోవాలని దీనికి ఆఖరు గడువు డిసెంబర్ 31 2024.మినుములు, పెసలు కు 300 రూపాయలు, వరికి 630 రూపాయలు తో ఎకరాకు కట్టుకోవాలి అని ఏ ఓ తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ఆర్ బి కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - కేక్ కట్ చేసిన వైసిపి నాయకులు



బొబ్బిలిరూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మండలంలోని పెంట గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలు కు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు బొమ్మి అప్పలనాయుడు మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చిన మహానాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఆయన పేదలకు ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కర్రి చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి కోటలో ఎంపి కలిశెట్టి

## ఎంపిపి శాలువాతో సన్మానించిని ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

బొబ్బిలి లో శాసనసభ్యులు శ్రీ బేబీ నాయిన ని వారి కోటలో శనివారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు కలిసారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పుష్ప గుచ్చం, శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. ఈ మేరకు ఇరువురు కలసి నియోజకవర్గం సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో రౌతు రామమూర్తి నాయుడు, గెంబలి శ్రీనివాసరావు, అల్లాడ భాస్కరరావు, పువ్వల శ్రీనివాసరావు, సుంకరి సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం సరిచేయాలి

## - సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు



బొబ్బిలిరూరల్, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపిపి శంభంగి లక్ష్మి సంబంధించిన అధికారులు ను ఆదేశించారు.ఈ మేరకు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రజాప్రతినిధులు మరియు ఉద్యోగుల మధ్య సమన్వయం సరిగ్గా లేదని, వెంటనే ఎంపీపీ మరియు ఎంపీడీవో బాధ్యత తీసుకొని సమన్వయం చేయాలని,బొబ్బిలి మండలానికి చెందిన సర్పంచులు మరియు ఎంపీటీసీలు సభాముఖంగా డిమాండ్ చేశారు.బొబ్బిలి ఎంపీపీ శ్రీమతి శంబంగి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో,గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి సర్పంచులు మరియు ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించారు.ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.అన్ని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామని ఎంపీపీ,గౌరవ సభ్యులకు తెలియజేశారు.

# శంకర్ ఫౌండేషన్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం ప్రదానం



విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ఆలిండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ లో శంకర్ ఫౌండేషన్ యొక్క నెలవారీ న్యూస్ లెటర్ (ఆంగ్లం) "విజనరి ఇన్ సైట్స్"కు రెండవ బహుమతిని ఛత్తీస్ గఢ్ గౌరవ ఉపముఖ్యమంత్రి విజయశర్మ ప్రదానం చేశారు. శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ అండ్ లైజన్) కె.బంగార్రాజు రాయపూర్ లో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమములో ఈ అవార్డు ను అందుకొన్నారు . ఈ సందర్భంగా జీఎం కె.రాధాకృష్ణన్, డీజీఎం వి రమేశ్ కుమార్ ఈ సదస్సులో పాల్గొని బంగార్రాజును అభినందించారు. ఈ సదస్సులో పీఆర్ ఎస్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్, పీఆర్ ఎస్ ఐ సెక్రటరీ జనరల్ డాక్టర్ పీఎల్ కే మూర్తి, రాయ్ పూర్ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ షాహిద్ అలీ సమక్షంలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ మాసపత్రిక న్యూస్ లెటర్ వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పోటీపడి, వైద్య,ఆరోగ్య విభాగంలో న్యూస్ లెటర్ (ఆంగ్లం) లో రెండవ ఉత్తమ బహుమతిగా గెలిపొందింది . తాజా పోకడలు, ఆవిష్కరణలు, నేత్రవైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్రపై ప్రధానంగా దృష్టి సారించినందుకు శంకర్ ఫౌండేషన్ కు ఈ అవార్డు లభించింది. ఫౌండేషన్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఎడిటోరియల్ బృందాన్ని, ఎడిటర్ కె.బంగార్రాజును ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఎం రాందాస్ , శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్ అభినందించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో దేశంలోని వివిధ సంస్థలకు చెందిన సుమారు 150 ప్రజాసంబంధాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షునిగా నీలమప్పడు



శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామానికి చెందిన నేతింటి నీలమప్పుడు జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులుగా ఎచ్చర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆశీస్సులతో నియమితులయ్యారు. ఈయన గతంలో పంచాయతీ సర్పంచ్ గా పనిచేసి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పార్టీ ఈయన సేవలను గుర్తించి ఈ పదవి ఇచ్చింది. పార్టీ ఆదేశించిన బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా నీలమప్పడు మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈయనకు ఈ పదవి లభించడం పట్ల పార్టీ కార్యకర్తలు నాయకులు హార్షం వ్యక్తం చేశారు.

# వేదాంత ఇనిస్టిట్యూట్ భగవద్గీత ప్రవచనాలు

విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

వేదాంత ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని వై వి యస్ . మూర్తి ఆడిటోరింలో భగవద్గీత లోని 10వ అధ్యాయం అయిన " విభూతియోగం" మీద ఇంగ్లీషులో జరుగు ఐదు రోజుల జ్ఞాన యజ్ఞం (ప్రవచనాల) లో భాగంగా నాల్గవ రోజు స్వామి పార్థసారథి గారి శిష్యురాలైన శుషిలాజి,ఆధ్యాత్మికంగా తక్కువ పరిణితి చెందిన వ్యక్తులకు, భగవంతుని అనుభూతిని పొందాలంటే నయాగరా జలపాతం లేదా హిమాలయ పర్వతాలు లాంటి పెద్ద ఆశ్చర్యకర విషయాలు కావాలని, ఎక్కువ పరిణితి చెందిన వ్యక్తులకు, అరటి పండు తోక్క వలిచినప్పుడు కుడా భగవంతుని అనుభూతిని పొందుతారని చెప్పారు. ఈ విషయం తెలిసిన శ్రీకృష్ణుడు తన అంతులేని వివిధరూపాల గురించి వివరించి మానవాలి దృష్టిని దైవత్వం వైపు మార్చటానికి ఈ అధ్యాయం ద్వార ప్రయత్నించారని శుషీలాజీ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముందు భజన కీర్తనలను ఆలపించారు.అధిక సంఖ్యలో పురజనులు, వేదాంత ఇనిస్టిట్యూట్ విశాఖపట్నం ట్రస్ట్ సభ్యులు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.స్వామీ పార్థసారథి గారు వివిధ అంశాలపై రచించిన పుస్తకాలు ప్రదర్శనకు ఉంచారు.

# అంబేద్కర్ అస్తిత్వాన్ని దిగజార్చుతూ మాట్లాడడం తగదు

## - కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి అగ్రనేత, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల మాట్లాడిన మాటలు అంబేద్కర్ యొక్క వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని దిగజార్చలా ఉన్నాయని కురుపాం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగపు నిబంధనల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాలను, పదవులను వెలగబెడితే కేంద్ర హెూం శాఖ మంత్రిగా ఉన్నతమైన స్థానంలో ఉంటూ స్పృహ లేకుండా మాట్లాడటం తగదని అన్నారు. దేశాన్ని ఏలుబడి చేస్తున్న బిజెపి పెద్దలు మోడీ అమిత్ షా లు అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రక్కన పెడుతూ తమ అజెండాలో మరో వందేళ్లు అధికారాన్ని శాసించ చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తక్షణమే అమిత్ షా బిఆర్ అంబేద్కర్ పై ఆడిన మాటలను వెనక్కు తీసుకోవాలని అన్నారు.

# తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

## - ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం.భాస్కరరావు, బి ఎస్ కే సంజీవి హెచ్చరిక




గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ప్రభుత్వ యాజమాన్యానికి చెందిన విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయులు మోసకారులని అవినీతిపరులని వ్యంగ్య చిత్రాలతో కూడిన సందేశాలు వాట్సాప్ గ్రూపులో పంచాయతీరాజ్ కు చెందిన కొందరు ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ పక్షాన పార్వతీపురం మండలం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు కోశాధికారులు బి ఎస్ కే సంజీవి, కె వి సత్యనారాయణ, మూటక భాస్కరరావు లు డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా మీరు ఏకీకృత సర్వీసు రూల్స్ సాధన కోసం కుటీల ప్రయత్నాలు చేసి విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా మా ప్రభుత్వ యాజమాన్యం ఉపాధ్యాయులకు రావాల్సిన ఎంఈఓ 1, డిప్యూటీ డిఈఓ ప్రమోషన్లను మాత్రమే అడుగుతున్నామని, అలాగే ఈ పోస్టులు కేవలం ప్రభుత్వ యాజమాన్యం ఉపాధ్యాయులకు మాత్రమే చెందుతాయని గుర్తు చేశారు. ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానకపోతే న్యాయపరంగా కేసులు వేయడానికి కూడా మేము వెనుకాడబోమని, పోస్టులు పెట్టి వాట్సప్ వంటి మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిని వదలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వై ఎస్ జగన్ జన్మదిన వేడుకలు



పాలకొండ, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా పట్టణంలో పాలవలస రాజశేఖరం స్వగృహం వద్ద ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ కేక్ కట్ చేశారు .అనంతరం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాలకొండ పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు, కౌన్సిలర్ లు అయ్యప్ప శంకర్, కడగల రమణ, నీలాపు శ్రీనివాస్,వీరఘట్టం ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు ,వైఎస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాష్ , బంకి లక్ష్మణ మూర్తి , కర్రి లీలా ప్రసాద్ , కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

సారవకోట, డిసెంబరు 21, మేజర్‌న్యూస్



చీడిపూడి గ్రామంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారం లక్ష తులసి బిల్వర్చన దళాలతో పూజలు నిర్వహించగా అనేకమంది భక్తులు ఈ పూజల్లో పాల్గొన్నారు ఆలయ అర్చకులు రామానుజ చార్యులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు

# కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు జిల్లా యోగా కోఆర్డినేటర్ నటుకుల మోహన్, యోగ గురు శ్రీమతి కల్పన, కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వి వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్ మాట్లాడుతూ ధ్యానం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరికి జీవితంలో ధ్యానం ఒక భాగం కావాలని ఉండగలుగుతారని అన్నారు. యోగా గురు శ్రీమతి కల్పన మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని యోగా ద్వారా విద్యార్థులకు మానసిక ప్రశాంతత ఏకాగ్రత పెరుగుతాయని, ప్రస్తుతం యువత పాశ్చాత్య భాషా ద్వారానే అవలంబించి చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, యోగ అభ్యసించడం ద్వారా మంచి ఆలోచనలతో అభివృద్ధి సాధించగలరని అన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు నటుకుల మోహన్ మాట్లాడుతూ కాకినాడ శ్రీ ఆదిత్య ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుండంపై అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రమణమూర్తి విద్యార్థులచే వివిధ రకాల ఆసనాలు వేయించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఎం నాగభూషణ్, డైరెక్టర్ బి.ఎస్ చక్రవర్తి, వైస్ ప్రిన్సిపల్ జి.వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# సైబర్ మోసాలుపై అవగాహన: సీఐ



టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

సంకల్పం పేరిట టెక్కలి మండలంలో స్థానిక తొలుసురి పల్లి గ్రామంలో గ్రామస్తులకు రహదారి భద్రతపై, మహిళల రక్షణపై, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలుపై, అవగాహన కార్యక్రమాన్ని సీఐ అంబటి విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గొలుసు దొంగతనాలు,సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని. ఆ నేరం చేసినటువంటి వ్యక్తులకు ఆ చట్టం గురించి. ఏటీఎం కార్డులు ఎక్స్చేంజ్ చేసి మోసం చేసే వ్యక్తుల.మహిళలపై ప్రస్తుతం జరుగుతున్న నేరాలు పై అదేవిధంగా ఎవరైనా మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడం కూడా చట్టరీత్యా నేరమని సీఐ తెలిపారు. మరికొన్ని వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి భగత్ సింగ్ ట్రస్ట్ సాయం



కొత్తూరు, డిశంబర్ 21, మేజర్‌న్యూస్

మండలంలోని సిర్పువాడ గ్రామానికి చెందిన కర్రీ కీర్తన వైద్యం కోసం భగత్ సింగ్ ట్రస్ట్ 50 వేలరూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కీర్తన తండ్రి కర్రీ రామారావు ఆటో డ్రైవర్‌గా, తల్లి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కీర్తన ఇంటర్, కుమారుడు కిరణ్ తొమ్మిదవ తరగతి, సంకీర్తన 5 వ తరగతి చదువు తున్నారు. వీరి జీవితాలు సజావు సాగుతున్న సమయంలో విధి వక్రీకరించింది. సంకీర్తన జ్వరం బారిన పడడంతో వైద్య పరీక్షలు కోసం శ్రీకాకుళం ప్రైవేట్ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లారు. వైద్య పరీక్ష లు అనంతరం లివర్ పాడై పోయిందని డాక్టర్లు తెలిపారుల మెరుగైన వైద్యం కోసం విశాఖ కే జి హెచ్‌కు , అక్కడ నుండి మణిపాల్ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా లివర్ మార్పిడి లి 45 లక్షలు నుండి 50 లక్షలు రూపాయలు కూడు కున్నది కావడం తో సంకీర్తన ప్రాథమిక వైద్యానికి మొత్తంసొమ్ము ఖర్చు అయిపోవడం తో సహాయం కోసం కొత్తూరు లో గల భగత్ సింగ్ ట్రస్ట్ ను సంప్రదించగా 50 వేల రూపాయలు చెక్ సంకీర్తన తండ్రి రామారావుకు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు తంగుడు ఉపేంద్ర మాట్లాడుతూ పెళ్లి రోజులు పుట్టిన రోజులు శుభకార్యాలు జరుపు సమయంలో ఎవరికీ తోచిన ఆర్థిక సహాయం భగత్ సింగ్ ట్రస్ట్ చేయడం తో ఇటువంటి కార్యక్రమాలు మరికొన్ని చేయవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిల్లలు అందరికి ఆధార్ కార్డు నమోదు చేయాలి

## డిఎల్ డిఓ గోపాల కృష్ణ




సీతంపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

సీతంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీతంపేట మండలం, భామిని మండలం డిజిటల్ అసిస్టెంట్లతో , ఆరోగ్యశాఖ సిబ్బందితో, ఆధార్ సమన్వయ సమావేశం పాలకొండ డి ఎల్ డిఓ వివి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. తప్పనిసరిగా పిల్లలు అందరికీ ఆధార్ ఉండేటట్లు గా అంగన్వాడీ సిబ్బంది సచివాలయం సిబ్బంది, ఆధార్ క్యాంపు లు పెట్టి ఆధార్ కార్డు నమోదు చేయించాలిఅని ఆయన తెలిపారు. జనవరి 10వ తారీఖు లోగా పుట్టిన ప్రతి శిశువు కు ఆధారం ఉండేటట్లుగా ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు సచివాలయం సిబ్బంది సమన్వయం చేసుకొని ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేయవలసిందిగా కోరడమైనది. ప్రజలందరూ తప్పనిసరిగా ఆధార్ నమోదు ప్రక్రియకు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ఆధార్ కోఆర్డినేటర్ దినేష్ , సీతంపేట మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి నిమ్మల మాస, ఎంపీడీవో గీతాంజలి పాల్గొన్నారు.

# సెమీ-క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్




బొబ్బిలి పట్టణం ఆర్ సి ఎం చర్చ్ లో సాయంత్రం నిర్వహించిన సెమీ-క్రిస్మస్ వేడుకల్లో సభ్యుల ఆహ్వానం మేరకు గౌరవ లిఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. బొబ్బిలి మండల స్థాయిలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, స్నేహానికి ప్రతీక అని కొనియాడారు..ప్రతి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో క్రిస్మస్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోడూరు విచారణ డైరెక్టర్ మరియు ఫాదర్ శ్రీ యుగల్ కుమార్, బొబ్బిలి విచారణ చర్చ్ ఫాదర్ శ్రీ ఒమ్మి మోహన్ ప్రసాద్ , వైస్-ప్రెసిడెంట్ శ్రీ పలగర జయకుమార్, చర్చి సెక్రటరీ కౌలు చిరంజీవులు,చర్చ్ సభ్యులు బి.సాంబశివరావు, పర్తాపు చంద్రశేఖర్ , జి. అరుణ కుమారి,చర్చి విచారణ పెద్దలు మరియు బొబ్బిలి మండల విశ్వాసులు పాల్గొన్నారు.

# సర్వే శాఖలో అవినీతికి అంతం లేదా.!

**– జగనన్న రాళ్లలో అంకెల గారడీ– అప్పట్లో వచ్చిన రాళ్ళ ఎక్కువ.పాతిన రాళ్ళు తక్కువ– ఇప్పుడు ఆ లేని రాళ్ళను కూడా ఎరైజ్ చేసినట్లు మోసం– రాళ్ళ పేర్లు చెరపకుండానే కాంట్రాక్టరుకు కాసులు– కాంట్రాక్టర్కు కొమ్ము కాస్తున్న అధికారులు.!**

మెరకముడిదాం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్




అప్పుడూ ఇప్పుడూ, ఎప్పుడైనా సర్వే డిపార్టుమెంట్ లో అవినీతికి అంతం లేదా! అనే ప్రశ్నకు లేదనే సమాధానం వినిపిస్తుంది.గత వైయస్సార్ ప్రభుత్వం లో జగనన్న భూ రక్ష పేరుతో మెరకముడిదాం మండలంలో 21 రెవిన్యూ గ్రామాలు కు 26 వేల169 సర్వే రాళ్ళు మంజూరు చేశారు. మంజూరు అయిన 26 వేల169 సర్వే రాళ్లను మండల సర్వేయర్ అప్పట్లో గ్రామాల వారీగా టార్గెట్లు ఫిక్స్ చేసి చేరవేయడం జరిగినది. అప్పట్లో బుదరాయవలస లో 1620, పెదరవ్యాం లో 1620 భీమవరం లో 1618 సాతాంవలస లో 1620 రాళ్లను మొత్తం 6478 సర్వే రాళ్లను కారణాలు తెలపకుండా వేరే మండలాలుకు ఇచ్చేసినట్లు తెలియ వచ్చింది. అయితే మిగిలిన 19,691సర్వే రాళ్ళు ను పాతించినట్లు అప్పట్లో మండల సర్వేయర్ తెలిజేయడం జరిగింది. మండల సర్వేయర్ చెప్పిన లెక్కలు తప్పులు తడకని పత్రికల్లో వార్తా కథనాలు వెలువడి న నేపథ్యంలో పెద్ద గందరగోళమే జరిగింది. ఆయా రెవిన్యూ గ్రామాలకు మంజూరైన రాళ్లకు, పాతిన రాళ్లకు భారీ వ్యత్యాసం కనపడిన నేపథ్యం లో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో చాలా గ్రామాల్లో రాళ్లు పాత కుండానే గెడ్డల్లోనూ, వాగుల్లో పడేసిన సంఘటనలూ ఉన్నాయి. పూర్తిస్థాయిలో రాళ్లు పాత కుండా కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకున్నారు.

**ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్– సర్వే రాళ్లు పేర్లు చెరపకుండానే డబ్బులు– మళ్లీ ఇప్పుడు అదే దందా మొదలయ్యింది**

ప్రస్తుతం జరుగుతున్న జగనన్న సర్వే రాళ్ల పై పేర్లు చెరపడం ఇటు సర్వే అధికారులకు, అటు కాంట్రాక్టర్ కు కాసులు వర్షం కురిపిస్తుంది. కాంట్రాక్టర్‌తో సర్వే అధికారులు కుమ్మక్కై లేని రాళ్లను ఉన్నట్లు చూపించి డబ్బులు డ్రా చేయటం ఒక ఎత్తైతే, పూర్తి స్థాయిలో రాళ్లపై పేర్లు చెరపకుండానే బిల్లులు తయారుచేసి పాస్ చేయించుకున్నట్లు మరో ఎత్తు. లోకేషన్ లో ఉన్న రాళ్ల సంఖ్యకు, చెరిపామని చెప్పిన సంఖ్యకు బారీ వ్యత్యాసం ఉన్నట్లు పరిశీలనలో తేలింది. ఈ విషయం లో నిజా నిజాలు బయట పడాలంటే, మండలానికి మంజూరైన రాళ్ళు ఎన్ని, పాతిన రాళ్లు ఎన్ని అన్న లెక్క తేలాలి. అసల విషయానికి వస్తే మండలానికి వచ్చినన్ని రాళ్ళు పాత లేదు. పాతినన్ని రాళ్లుకి పేర్లు చెరపలేదు. కాంట్రాక్టరు కు మాత్రం మండలానికి మంజూరైన మొత్తం రాళ్లకు బిల్లులు చెల్లింపు చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పాలకులు ఉదాసీనంగా వ్యవహరించి నంతవరకు అవినీతి ఇలానే ఉంటుందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.సమస్యలపై స్పందించి సమగ్ర విచారణ చేయించాలని,బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠముతో ప్రజలు కోరుతున్నారు.

# ప్రేమ ,క్షమాగుణం కలిగి ఉండటమే క్రిస్మస్

**కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు**



బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

యేసు క్రీస్తు ప్రభువు చూపిన ప్రేమ, క్షమాగుణం కలిగివుండటమే క్రిస్మస్ సందేశమని అని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్,ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చ్ డెలిగెట్ జె సి రాజుఅన్నారు. శని వారం స్థానిక ఎం అర్ ఐ వైద్య శాలలో సి ఈ ఓ శ్రీనివాసన్ ఆధ్వర్య ంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హిం చారు. ఈ వేడుకలకు ముఖ్య అధితిగా హాజరైన జె సి రాజు క్రీస్తు సందేశాలను భోదిస్తూ పాపంతో నశించి పోతున్న మానవుడికి రక్షించుకోవటానికి దేవుడు మానవ కుమారినిగా ఈ భూమిపై పుట్టటం అద్భుతమని అన్నారు. సర్వమా నవా ళికి యేసు క్రీస్తు అనుసరించి బోధించిన ప్రేమ , క్షమాపణ శిరోధార్యమని అన్నారు. పాపాలకు,చెడుతనానికి మనిషి దూరంగా ఉంటేనే దేవుడు మనిషి ప్రార్దన ఉంటాడని అన్నారు. ప్రేమ, కరుణ,జాలి, దాయాళత్వం, పెదలను కనికరించి సాయపడటం ప్రతివారు అలవరచుకోవాలని సందేశాలను అందించారు.క్రిస్మస్ కేక్ ను కట్ చేసి కొవ్వొత్తులను వెలిగించి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియచేసారు. క్రిస్మస్ వేడుకలునిర్వహించిన వివిధ బైబిల్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను జె సి రాజు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షాను తక్షణమే పదవి నుంచి తొలగించండి

**సిపిఎం నాయకులు**

బొబ్బిలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్




బొబ్బిలి చిక్కాల వీధిలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యాంగంపై రాజ్యసభలో జరిగిన చర్చల్లో అంబేద్కర్ గారి గురించి అవమానకరంగా అమిత్ షా మాట్లాడటం తీవ్రంగా ప్రజలందరూ ఖండించాలని, తక్షణమే అమిత్ షాను పదవి నుండి తొలగించాలని డిమా ండ్ చేశారు. రాజ్యాంగం కోసం మాట్లాడేటప్పుడు అంబేద్కర్ పేరు స్మరించకుండా ఏ ఒక్కరూ మాట్లాడ్డం సాధ్యం కాదని అన్నారు. పచ్చి మతోన్మాది, మనువాద సిద్ధాంతాన్ని జీర్ణించుకున్న అమిత్ షా లాంటి వ్యక్తి భారత హోమ్ మినిస్టర్ గా పనికిరాదని అన్నారు. మనువాద సిద్ధాంతాన్ని జీర్ణించుకున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తున్న టిడిపి, వైసిపి పార్టీ లు దళితులు గిరిజనులు వైపు ఉంటారా బిజెపి వైపు ఉంటారా ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బలస శ్రీను సిపిఎం పార్టీ పట్టణ సభ్యులు జి. గౌరేష్ ఏడుకొండలు కార్మికులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ ఎంపీపీ ఆధ్వర్యములో శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



లక్కవరపుకోట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

ఎస్ కోట ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధినేత వై ఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఎస్ కోట పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యములో నిర్వహించగా ఎల్ కోట మండలం నుంచి ఎంపీపీ గెదెలా శ్రీనివాసరావు ఆధ్వర్యములో ఎంపీటీసీ లు సర్పంచ్ లు ఇతర ముఖ్య నాయకులూ ఎస్ కోట తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం లోపాల్గొన్నారు ఈ సందర్భంగా ఆత్మస్థయిర్యం వదలకుండా పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేయాలి అని అదే మన నుంచి వై ఎస్ జగన్ కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే కడుబండి అన్నారు అని ఎంపీపీ తెలిపారు.

# ముగిసిన 23 పీసా గ్రామ సభలు

సీతంపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



శుక్రవారం నిర్వహించిన 23 పీసా గ్రామసభలలో మూడు గ్రామాల్లో ఎన్నికలు జరగగా మిగిలిన 20 గ్రామాల్లో ఏకగ్రీవంగా ఉపాధ్యక్షుడు, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినదని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. దిగువ చాపరాయి గూడ, దొండ మామిడి గూడ, బుడగరాయి గ్రామసభల్లో ఎన్నికలు జరిగాయి.పెద్దగూడ లో డిప్యూటీ డి ఈ ఓ నారాయుడు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. మిగతా గ్రామాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .పీసాఎన్నికలనుప్రశాంతవాతావరణంలో నిర్వహిస్తున్నామని ఐటిడిఏ పివో తెలిపారు. అదే విధంగా ఈనెల 23, 27, 28, 30 తేదీల్లో కూడా ఇదే వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని పీవో తెలిపారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామభద్రపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో వైసిపిపార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ సందర్భంగా ఎంపీపీ చొక్కపు లక్ష్మణరావుమాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నోఅభివృద్ధి కార్యక్రమం చేశారని పార్టీలు అతీతంగాఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారన ఆయన అన్నారు ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు అప్పికొండ లక్ష్మనాయుడు మండల వైసీపీ నాయకురాలు సామంతల నిర్మల జేఏసీ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డబ్బ్యు రాయులు మాజీ పీఏస్సీ అధ్యక్షులు కిరళ చంద్రశేఖర్ మండల వైసీపీ నాయకులు ద్రు పైడిరాజు కనిమేరక అప్పారావు కటకచిన్నారావు పూడి సత్యం చొక్కపు సత్యం భాస్కర్ రావు మరడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టిలో జగన్ బర్త్ డే వేడుకలు



మెలియాపుట్టి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో మాజీ సీఎం జగనన్న పేరిట ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. హ్యాపీ బర్త్డే టూ యు, జై జగన్ అంటూ వైసిపి నాయకులు నినాదాలు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, పోలాకి జయముని రావు, యు బాలరాజు, పి అప్పారావు, కె. శశిభూషణ్ రెడ్డి, ఋషి తదితరులు ఉన్నారు.

# మహిళలు చైతన్యవంతుల కావాలి



మెలియాపుట్టి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి జె. శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయంలో మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆస్తిలో మహిళల హక్కులు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వరకట్న వేధింపులు, లైంగిక దాడులు, గృహ హింస తదితర వాటిని వివరిస్తూ వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. సమావేశంలో హరిప్రియ, సౌజన్య, తాసిల్దార్ బి .పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా ,ఏఎస్ఐ.బి .అప్పన్న ,ఎంఈఓ. ఎస్ .దేవేంద్రరావు, వెలుగు ఏపిఎం త్రినాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా జగన్ జన్మదిన వేడుకలు




టెక్కలి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రక్తదానం శిబిరం, అన్నదానం, కేక్ కటింగ్, బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నందిగాం, సంతబొమ్మాలి, కోటబొమ్మాలి, మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గణిత శాస్త్రవేత్త జన్మదిన వేడుకలు నిర్వహించారు



సారవకోట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

అవలంగి జెబిటి పాఠశాలలో గణిత మేధావి శాస్త్రవేత్త రామానుజన్ జన్మదిన వేడుకలు శనివారం పాఠశాల కరస్పాండెంట్ జెమోహన్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనలు చేశారు విద్యార్థులతో గణితం పై ప్రతిభ పరీక్షలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ




సంతబొమ్మాళి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

నారీమణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం నౌపడలో 225 మంది పేదలకు దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది పేదలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులను పలువురు అభినందించారు.ట్రస్ట్ చైర్మన్ చెన్నూరు దుర్గారావు బాబ్జి, లక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతోనే నేరాలు

**బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు**

రామభద్రపురం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



మండల పరిధిలో తారాపురం గ్రామంలో శనివారం సాయంత్రం గ్రామ ప్రజల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక నేరాలు మారకద్రవ్యాలు సేవించడం గంజాయి కి బానిష్ కావడం మూలంగా సంభవిస్తున్నాయని వీటిని నియంత్రంచేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని బొబ్బిలి రూరల్ సీ.ఐ కె నారాయణరావు సూచించారు సమాజంలో అనేక ఆర్థిక నేరాలు అగత్యాలకు నేటి సమాజంలో మార్కద్రవ్యాలు కీలకంగా మారాయని తెలిపారు బడికి వెళ్తున్న ప్రతి విద్యార్థి విద్యార్థిని పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అలాగే వాహనాలు నడిపేప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు వాహనం నడిపి ప్రతిఒకరికి లైసెన్సు సీ బుక్కు ఇన్సూరెన్స్ పేపర్లు కలిగి ఉండాలని సూచించారు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించకూడదని సూచించారు రోడ్డు మార్గం ఉన్నతాధికారులు వెళ్ళేటప్పుడు భద్రత నియమాలు పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బేవర సీతారాం ఎంపీటీసీ ప్రతినిధి బెవరచిన్నారావు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మామిడి ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు

**గోగుల వర ప్రసాద్ సమక్షంలో పేదలకు దుప్పట్లు పంపిణీ**

కొత్తూరు, డిశంబర్ 21, మేజర్‌న్యూస్



మండల ప్రధాన కేంద్రమైన కొత్తూరు, పార్టీ కార్యాలయంలో వైసీపీ నేత గోగుల వర ప్రసాదరావు నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ అధినేత వైయస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, అభిమానులు మధ్య శ్రీకాంత్ కేక్ కట్ చేసి శు భాకాక్షలు తెలిపారు మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని వైసీపీ పథకాలకు కూటమి ప్రభుత్వం కోత విధించిందని అన్నారు. కార్యక్రమంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమం లో గోగుల వరప్రసాదరావు నాయుడు, ఎడ్ల గోవిందరావు, కోమానాపల్లి వలిసి నాయుడు , పిన్నింటి రామారావు నాయుడు ,వడమ శ్రీనివాసరావు, మహర్తాపురం సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– పేదలకు దుస్తులు పంపిణీ– జగన్మోహన్ రెడ్డి పాలన ఆదర్శనీయం – వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్**



ఆమదాలవలస, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన రాష్ట్రంలో ఆదర్శనీయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల కేక్ ను అభిమానుల మధ్య కట్ చేసి పంచిపెట్టారు. పట్టణ శివారులో ఉన్న లెప్పర్స్ కాలనీలో పేదలకు దుప్పట్లు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు సంక్షేమం, అభివృద్ధి నిరంతరం కొనసాగించారని తెలిపారు. అవినీతి రహిత పరిపాలన అందించడం వైయస్సార్ కుటుంబానికి సాధ్యపడిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల్లో మంచి సుస్థిర స్థానాన్ని జగన్మోహన్ రెడ్డి సంపాదించుకున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందించడం ఎంతో ఆనందమన్నారు. దేశంలోనే మంచి పరిపాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో మరలా జగనన్న ప్రభుత్వం పేదలకు అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, బూర్జ మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, మాజి పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి పద్మజ, మొండేటి కూర్మారావు, దుంపల శ్యామలరావు, బెవర మల్లేశ్వరరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సత్యవరం ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవం

నరసన్నపేట, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల లేసి రామానుజ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. 8 9 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు ప్రకృత్వ పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఓకుల రత్నమాల, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు బి. కేశవరావు, బి. సునీత, గణిత నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాన.. రైతుకు నష్టం

**– వరి రైతు నడ్డివిరిచిన తుఫాన్–చివరి దశలో పంట తడిచింది**
**– అమ్మకాలు జాప్యమే రైతులకు శాపం**





సంతబొమ్మాళి, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్

పంట చేతికందే దశలో తుఫాన్ రైతు వెన్ను విరిచింది. ధాన్యం చేతికి వచ్చిన సమయంలో ఈ అల్పపీడనం, వాయుగుండం వల్ల వర్షాలుకురిసి రైతన్నను నిలువునా ముంచాయి. కల్లాల్లో ఉన్న ధాన్యం రాసులు, వాన నీట తడిసి ముద్దయ్యాయి, గత రెండు రోజులు గా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి రైతులకు ఏమి చేయాలో పాలుపోలేదు. ఒక పక్క ధాన్యం పడుగులు, మరో పక్క దాన్యంబస్తాలు, రాసులు, కుప్పలు వేటిని కాపాడుకోలేని పరిస్థితి కళ్ళముందే తమ కష్టమంతా వాన నీటిలో తడుస్తుంటే కన్నీరు మున్నీరు అవ్వడం తప్ప ఏమి చేయలేని దుస్థితి నెలకొంది.సంతబొమ్మాళి మండలం లో తీర ప్రాంతం, తంపర అనుకోని ఉన్న గ్రామాలలో, నౌపడ పరిసర ప్రాంతాలలో వరి కోతలు సగానికి పైగా ఇంకా జరగలేదు. దాదాపు డిసెంబర్ మొదటి వారానికి మండలం లో వరికోత, నూరుపు లు సగానికి పైగా పూర్తయి కొనుగోలు స్పీదందుకోవాడతో మిల్లులకు చేరిపోయాయి. అయితే గత వారం రోజులు గా టార్గెట్ లు అయిపోయాయని సిబ్బంది చెప్పడం తో కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో వరి నూరుపులుఆలస్యం చేసారు. తీరా యంత్రాలతో నూరుపు చేసిన రైతులు కల్లాల్లోనే ధాన్యం రాశు లుపోసి, బస్తాల్లో పోసి నిల్వ ఉంచారు. మరికొంత మంది రైతులు ఇంకా పొలాల్లోనే వరికుప్పలు పెట్టి ఉంచారు.కొన్ని చోట్ల కోసిన వరిచేలు పొలాల్లో తడిసి ముద్దయ్యాయి. కోత కోయని వరిచేలు గాలుల కు నెలకొరిగి నీట మునిగి పోయి రైతుల ఆశలన్నీ నిలువునా ముంచాయి. చేతి కొచ్చిన పంటను కాపాడు కోవడానికి రైతు లు పడిన తాపత్రయం వర్ణనాతీతం.ఇప్పటికే తేమదాన్యం అని రైతు లను నిలువునా దోచుకుంటున్న మిల్లర్లు, వ్యాపారులు ఇంకా తడిసిన ధాన్యం అని, పాయ ధాన్యం అని మరింత దోచుకొనే పరిస్థితి దాపురించింది. ఎటు చూసిన అన్నదాత ను ఇటు ప్రకృతి అటు పరిస్థితులు నిలువునా ముంచాయని చెప్పక తప్పదు. ఈ సమయంలో అధికారయంత్రాంగం ముందుకొచ్చి పంట నిల్వ లు త్వరిత గతిన అమ్ముడు పోయే విదంగా చర్యలు తీసుకుంటే తప్ప రైతులను ఈ కష్టాలు నుంచి గట్టెక్కించలేము.ఆ దిశ గా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టి కష్టాల్లో ఉన్న అన్నదాత లను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మాతృ మరణాలు జరగకుండా పగడ్బంది చర్యలు

**జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్**

శ్రీకాకుళం, డిసెంబర్ 21, మేజర్‌న్యూస్



మాతృ మరణాలు జరగకుండా పగడ్బంది చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాలు నివారణ కార్యక్రమంపై ఆయన శనివారం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. మాతృ మరణాలు జరగకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే వైద్యులు పగడ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మాతృ మరణాలు లేకుండా దృష్టి సారించాలని, ప్రమాద పరిస్థితి లో ఉన్న వారిని ఆలస్యం చేయక సరైన సమయంలో దగ్గరలో ఉన్న ఉన్నత స్థాయి ఆసుపత్రి కి రిఫర్ చేసి ప్రమాదకర పరిస్థితి నుండి రక్షించగలగాలన్నారు . రక్త హీనత తలెత్తకుండా ముందుగానే గర్భిణీలలో అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే శిశు మరణాలు పై కూడా అప్రమత్తంగా ఉండాలి. శిశు మరణాలు జరగకుండా, సరైన సమయం లో సరైన నిర్ణయాలు తీసుకొని శిశు మరణాలు నుండి పిల్లలును కాపాడాగాలగాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. మీనాక్షి, డి.సి.హెచ్.ఎస్ డా కళ్యాణ్ బాబు, డి పి ఎన్ హెచ్ ఎన్ ఓ శైలజా, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శాంతిశ్రీ వివిధ పి.హెచ్.సి వైద్యద్యాధికారులు, మాతృ మరణాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.